Epaper : Pallevelugu Epaper Stand

పల్లె ప్రగతి.. ప్రజావెలుగే లక్ష్యం..

పల్లెవెలుగు

తెలుగు దిన పత్రిక

గురువారం , 25 ఫిబ్రవరి, 2021

సంపుటి : 8 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : రూ.4/-

Printed and Published From : Kurnool, Vijayawada, Anantapur, Tirupathi, Nellore, Kadapa

1-7 తరగతులకు సీబీఎస్ఈ సిలబస్

- 2021-22 విద్యా సంవత్సరం నుంచి అమలు
- ఏడాదికో తరగతి చొప్పున 2024 నాటికి పదోతరగతి వరకు
- సీబీఎస్ఈసీ విధానం విద్యాకానుకలో ఇంగ్లీష్, తెలుగు డిక్షనరీలను చేర్చాలి
- అమ్మఒడి పథకం కింద విద్యార్థులకిచ్చే ల్యాప్‌టాప్‌ల నాణ్యత, సర్వీసు
- బాగుండాలిఅధికారులకు ఏపీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆదేశం

పల్లెవెలుగు,అమరావతి) : ఏపీ పభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2021-22 విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యలో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టాలని సీఎం జగన్ నిర్ణయి ంచారు. ప్రభుత్వ పాఠశా లల్లో ఈ ఏడాది నుంచి 1-7 తరగ తులకు సీబీఎస్ఈసీ విధాన ం అమలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. తాడే పల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మనబడి, 'నాడు-నేడు' పనులు, విద్యాకానుకపై విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్, ఉన్నతాధికారులతో జగన్ సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఏడాదికి ఒక తరగతి చొప్పున 2024 నాటికి పదోతరగతి వరకు సీబీఎస్ఈసీ విధానం అమల్లోకి తేవాలని.. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాకానుకపైనా సీఎం సమీక్షించారు. విద్యాకానుకలో ఇంగ్లీష్, తెలుగు డిక్షనరీలను చేర్చాలని.. దాన్ని తప్పనిసరిగా 2 లో

మార్చి 1 నుంచి 60ఏళ్లు పైబడినవారికి టీకా

- దీర్ఘకాలిక వ్యాధులుండి,45 ఏళ్లు దాటిన వారికీ వ్యాక్సిన్‌కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- దేశవ్యాప్తంగా 10 వేల ప్రభుత్వ కేంద్రాల్లో ఉచితంగా వ్యాక్సినేషన్
- మరో 20వేల ప్రైవేటు కేంద్రాల ద్వారా కూడా టీకా పంపిణీ
- రెండో దశ వ్యాక్సినేషన్‌లో 27 కోట్ల మంది ప్రజలకు పంపిణీయే లక్ష్యం
- వెల్లడించిన కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్

(పల్లెవెలుగు,న్యూస్‌నెట్‌వర్క్): కరోనా మహమ్మారి నివారణకు దేశంలో టీకా పంపిణీ కార్యక్ర మం శరవేగంగా కొనసా గు తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర కేబినెట్ బుధవారం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 1 నుంచి 60 ఏళ్లు పైబడిన వారికి కరోనా వ్యాక్సిన్ పంపిణీ చేయ నున్నట్టు ప్రకటించింది. దీర్ఘకా లిక వ్యాధులు కలిగి 45 ఏళ్లు దాటిన వారికీ వ్యాక్సిన్ అందించ నున్నట్టు కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్ తెలిపారు. దేశంలో

మొత్తం 10వేల ప్రభుత్వ కేంద్రాల్లో ఉచితంగా వ్యాక్సినేషన్ చేపడతామని వెల్లడించారు. మ రో 20వేల ప్రైవేటు కేంద్రాల ద్వా రా కూడా టీకా పంపిణీ కార్యక్ర మం కొనసాగుతుందని ఆయన స్పష్టంచేశారు. 2 లో

రైతుల ఆదాయ పెంపునకు కేంద్రం కృషి

- అన్నదాతల శ్రేయస్సే మా లక్ష్యం
- ట్విట్టర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు కేంద్రం సాధ్యమైనంత వరకు కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. రైతులకు పెట్టుబడి సాయంగా కేంద్రం తరపున ఇచ్చే పీఎం కిసాన్ పథకం ప్రారంభించి నేటికి రెండేళ్లు. ఈ సందర్భంగా ప్రధాని ట్విటర్ ద్వారా ఈ మేరకు స్పందించారు. 'రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఎంతో శ్రమించి దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాలనే లక్ష్యంతో రెండేళ్ల క్రితం పీఎం కిసాన్‌ను ప్రారంభించాం. మన రైతుల కృషి, పట్టుదల ఎంతో స్ఫూర్తిమంతం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అంతేకాకుండా వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చేందుకు గత ఏడేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టింది. నీటి పారుదల సౌకర్యాలు పెంచడం, పంట బీమా, రుణాలు, సారవంతమైన నేలలు, మధ్యవర్తులను తొలగించడం వంటి ఎన్నో రకాల ప్రయత్నాలు చేసింది. చరిత్రలో లేని విధంగా రైతుల పంటలకు మద్దతు ధరలను పెంచింది' అని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు.

26న భారత్.బంద్

పెట్రోల్ ధరల సెగ..కారణం 8 కోట్ల మంది పాల్గొనే అవకాశం

రైతుల తరహాలో జాతీయ రహదారుల దిగ్బంధానికిప్లాన్

పెట్రోలియం ధరలు, ఈ - వే బిల్లు నిబంధనలపై నిరసన

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : నిరాటంకంగా పెరుగుతూ సెంచరీ మార్క్ దాటుతున్న పెట్రోల్ ధర.. దానికి అనుగుణంగా పోటీ పడుతూ పెరుగుతున్న డీజిల్ ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు వారాలుగా పెరుగుతున్న ధరలపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండగా తాజాగా ధరల పెంపుపై లారీ యజమానులు ఆందోళనకు దిగారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా శుక్రవారం (ఫిబ్రవరి 26) భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. 26న భారత్ బంద్ చేపట్టాలని కాన్ఫడరేషన్ ఆఫ్ ఆలిండియా ట్రేడర్స్ పిలుపునివ్వడంతో దానికి కార్మిక 2 లో

డిగ్రీ విద్యార్థిని హత్య

గొంతు నులిమి హత్య చేసిన సహధ్యాయి

ప్రేమ వ్యవహారమే..కారణమా..?

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూవిద్యార్థులు,కుటుంబసభ్యుల ధర్నా

(పల్లెవెలుగు,నరసరావుపేట) : గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం రావిపాడు శివారులో దారుణం జరిగింది. ఓ ప్రైవేటు కళాశాలకు చెందిన విద్యార్థినిని తోటి విద్యార్థి గొంతు నులిమి హత్య చేశాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని ముప్పాళ్ల మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన అనూష(19) నరసరావుపేటలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. అదే కళాశాలకు చెందిన విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుకుందామని చెప్పి అనూషను ద్విచక్ర వాహనంపై రావిపాడు శివారుకు తీసుకెళ్లాడు. అక్కడ ఆమెను గొంతు నులిమి హత్య చేశాడు. వెంటనే సమాచారం తెలుసుకున్న నరసరావుపేట గ్రామీణ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. హత్య అనంతరం నిందితుడు ఠాణాలో లొంగిపోయాడు. మరోవైపు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ కళాశాల విద్యార్థులు, కుటుంబసభ్యులు మార్చురీ వద్ద నుంచి మృతదేహంతో పల్నాడు రోడ్డు కూడలికి చేరుకొని ధర్నాకు దిగారు. కుటుంబ సభ్యులతో పోలీసులు చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ హామీ ఇచ్చే ంత వరకు ధర్నా విరమించేది లేదని వారు చెప్పారు.

మార్చిలో మొబైల్స్ 'ఉప్పెన'

- వెల్లువలా విపణిలోకి స్మార్ట్‌ఫోన్లుకొత్త
- టెక్నాలజీ,అద్భుతమైన ఫీచర్ల కలబోత
- మిడ్ రేంజ్ నుంచి హైఎండ్ ధరలు

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : ప్రపంచవ్యాప్తంగా కరోనా ఆంక్షలు తొలగిపోతున్నాయి. సినిమా హాళ్లు, షాపింగ్ మాళ్లు తెరుచుకున్నాయి. పలు జాగ్రత్తలు తీసుకుంటూనే జనసంచారం సాగుతోంది. మరి ఇలాంటి సమయంలో వినియోగదారుల కోసం విపణిలోకి స్మార్ట్‌ఫోన్లను తీసుకొచ్చేందుకు అన్ని సంస్థలూ పోటీ పడటం సహజమే. కొత్త టెక్నాలజీతో అద్భుతమైన ఫీచర్లతో స్మార్ట్‌ఫోన్లు మార్కెట్లోకి వరుసకట్టి రాబోతున్నాయి. మిడ్ రేంజ్ నుంచి హైఎండ్ ధరల్లో వచ్చే అలాంటి మొబైల్స్ గురించి తెలుసుకుందాం..

వన్‌ప్లస్ 9 సిరీస్‌లో : మరి కొన్ని వారాల్లో స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు వన్‌ప్లస్ సమయాత్తమైంది. వన్‌ప్లస్ 9 సిరీస్‌ను విడుదల చేయాలని కంపెనీ భావిస్తోంది. వన్‌ప్లస్ 9, వన్‌ప్లస్ 9 ప్రో, వన్‌ప్లస్ 9 లైట్ వేరియంట్లలో వచ్చేస్తాయని పేర్కొంది. దీనిపై మార్చి తొలి వారంలో ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వన్‌ప్లస్ 9 సిరీస్ ఫోన్లకు సంబంధించి ఫీచర్ల గురించి పలు వార్తలు వస్తున్నాయి.

స్మార్ట్‌ఫోన్ ప్రత్యేకతలు ఇవేనా :

ప్రాసెసర్: క్వాల్‌కోమ్ స్నాప్‌డ్రాగన్ 888

డిస్‌ప్లే: 6.55 అంగుళాలు

ర్యామ్: 8 జీబీ/12 జీబీ

కెమెరా: 48 ఎంపీ ప్రైమరీ/ సెల్ఫీ కెమెరా ఎంతనేది తెలియాల్సి ఉంది

బ్యాటరీ: 5000

ధర: రూ.40,000 (అంచనా)

మార్చి తొలి వారంలో ఫస్ట్ సేల్. : రియల్‌మీ మరో రెండు రోజుల్లో తన కొత్త మొబైల్‌కు సంబంధించి ప్రకటన వెలువరించనుంది. నార్జో 30 ప్రో, నార్జో 30%ూ% స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భారత్‌లోకి తక్కువ ధరకే 5%+% ఫోన్‌ను అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు రచిస్తోంది. మార్చి 4న తొలి సేల్ జరపనున్న నార్జో 30 ప్రో స్మార్ట్‌ఫోన్ డైమెన్సిటీ 800%ఖ% ప్రాసెసర్‌తో రానుందని సమాచారం. అలానే నార్జో 30 %ూ% స్మార్ట్‌ఫోన్‌లో మీడియాటెక్ హీలియో %+%85 ప్రాసెసర్‌ను వినియోగించినట్లు తెలుస్తోంది.

స్వల్ప వ్యవధిలో విపణిలోకి : షావోమీ తన ఉత్పత్తులను వెనువెంటనే మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రెడ్‌మీ %ఖ%40 సిరీస్‌తోపాటు 6జీబీ ర్యామ్‌తో రెడ్‌మీ 9 పవర్‌ను విడుదల చేయనుంది. ఫిబ్రవరి 25న నిర్వహించే కార్యక్రమంలో రెడ్‌మీ %ఖ%40 సిరీస్ ఫోన్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. ఈ సిరీస్ ఫోన్లను అంతర్జాతీయంగా విడుదల చేయాలని షావోమీ భావిస్తోంది. క్వాల్‌కోమ్ స్నాప్‌డ్రాగన్ 888 లేదా స్నాప్‌డ్రాగన్ 870 ప్రాసెసర్‌ను వినియోగించినట్లు టెక్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఫీచర్లు, స్పెసిఫికేషన్స్ గురించి కంపెనీ ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. రెడ్‌మీ 9 పవర్ స్మార్ట్‌ఫోన్ గత డిసెంబర్‌లోనే భారత మార్కెట్లోకి వచ్చింది. అయితే అదనపు ఫీచర్లతో 6జీబీ ర్యామ్‌తో రెడ్‌మీ 9 పవర్‌ను తీసుకొచ్చేసింది. 6జీబీ ర్యామ్ం128 జీబీ స్టోరేజీ కెపాసిటీతో రూ.12,999 ధరలో లభిస్తుంది. పోకో %వీ%3 మొబైల్‌కు పోటీగా రెడ్‌మీ 9 పవర్ (6జీబీ ర్యామ్) స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చింది.

రెడ్‌మీ 9 పవర్ (6జీబీ ర్యామ్) ఫీచర్లు :

ప్రాసెసర్: క్వాల్‌కోమ్ స్నాప్‌డ్రాగన్ 662

డిస్‌ప్లే: 16.58 సెం.మీ (6.53 అంగుళాలు)

కెమెరా: 48 ఎంపీ ం8 ఎంపీం 2 ఎంపీ మాక్రో/8 ఎంపీ ఫ్రంట్ కెమెరా

బ్యాటరీ: 6000

ధర: రూ.12,999



శ్రీవారికి స్వర్ణ శంఖు, చక్రాలు

- 3.5 కిలోల బంగారంతో స్వామివారికి ఆభరణాలు
- విరాళంగా అందజేసిన చెన్నై భక్తుడు తంగదొరై

(పల్లెవెలుగు,తిరుమల) : తిరుమల శ్రీవారికి తమిళనాడు రాష్ట్రం తేనెకు చెందిన భక్తుడు తంగదొరై రూ.2 కోట్ల విలువైన బంగారు శంఖు, చక్రాలను విరాళంగా అందజేశారు. బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో అదనపు ఈవోకు ఆభరణాలు అందజేశారు. 3.5 కిలోల 1గతంలోనూ ఈయన శ్రీవారికి బంగారు కటి, వరద హస్తాలు, వడ్డాణం, వజ్రాభరణాలు విరాళంగా అందజేశారు.

1-7 తరగతులకు సీబీఎస్ఈ సిలబస్

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేయాలన్నారు. పాఠ్యపుస్తకాలు కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అత్యంత నాణ్యతతో ఉండాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకూ డిక్షనరీలు ఇవ్వాలని చెప్పారు. అమ్మఒడి పథకం కింద విద్యార్థులకు ఇచ్చే ల్యాప్‌టాప్‌ల నాణ్యత, సర్వీసు బాగుండాలన్నారు. తొలి విడత నాడు-నేడు పనులను మార్చి నెలాఖరు నాటికి పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. ఎక్కడెక్కడ పనులు పెండింగ్‌లో ఉన్నాయనే దానిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సత్వరమే వాటిని పూర్తిచేయాలన్నారు. పాఠశాలలు మంచి డిజైన్లతో ఆహ్లాదకరంగా ఉండాలన్నారు. మౌలిక సదుపాయాల్లో రాజీ పడొద్దని.. పనులు పూర్తయిన నిర్మాణాల ఫొటోలు తీసి వెబ్‌సైట్‌లో పొందుపరచాలని ఆదేశించారు. రెండో దశ పనులను కూడా సత్వరమే ప్రారంభించాలని.. తొలిదశలో ఎదురైన ఇబ్బందులను అధిగమించాలని అధికారులకు జగన్ దిశానిర్దేశం చేశారు.

మార్చి 1 నుంచి 60ఏళ్లు పైబడినవారికి టీకా

(మొదటిపేజీ తరువాయి)

ప్రైవేటు కేంద్రాల్లో పంపిణీ చేసే వ్యాక్సిన్ల ధరలను కొద్దిరోజుల్లో నిర్ణయించనున్నట్టు తెలిపారు.రెండో దశ వ్యాక్సినేషన్‌లో 27 కోట్ల మంది ప్రజలకు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సమాచారం. మరోవైపు, దేశవ్యాప్తంగా జనవరి 16న ప్రారంభమైన కరోనా టీకా పంపిణీ భారీ కార్యక్రమం శరవేగంగా కొనసాగుతోంది. ఈరోజు ఉదయం 8 గంటల వరకు 1,21,65,598 మందికి వ్యాక్సిన్‌ను అందించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. వీరిలో 1,07,67,198 మంది ఆరోగ్య సిబ్బంది, ఫ్రంట్‌లైన్ వర్కర్లకు మొదటి డోసు, 13,98,400 మందికి రెండో డోసు అందించారు. వ్యాక్సిన్ పంపిణీలో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. వ్యాక్సిన్ మొదటి డోసు తీసుకొని 28 రోజులు పూర్తి చేసుకున్న వారికి ఫిబ్రవరి 13 నుంచి రెండో డోసు అందిస్తున్న విషయం తెలిసిందే. 39వ రోజు వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 2,79,823 మందికి మొదటి డోసు, 1,40,223 మందికి రెండో డోసును అందించినట్టు అధికారులు వెల్లడించారు.

26న భారత్..బంద్

(మొదటిపేజీ తరువాయి)

సంఘాలు కూడా మద్దతు తెలిపాయి. దీంతోపాటు అఖిల భారత వాహనదారుల సంక్షేమ సంఘం (ఆలిండియా ట్రాన్స్‌పోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్-ఏఐటీడబ్ల్యూఏ) కూడా సంపూర్ణ మద్దతు పలికింది. బంద్‌కు అన్ని రాష్ట్ర స్థాయి వాహనదారుల సంఘం బంద్‌కు మద్దతిస్తాయని ఏఐటీడబ్ల్యూఏ అధ్యక్షుడు మహేంద్ర ఆర్య తెలిపారు. డీజిల్ ధరల పెంపుకు నిరసనగా ఒకరోజు బంద్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటు కొత్తగా తీసుకొచ్చిన ఈ-వే బిల్లు నిబంధనలను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. డీజిల్ ధరలు తగ్గించాలని.. దేశవ్యాప్తంగా ధరలు ఒకేలా ఉండాలని కోరారు. వ్యవసాయ చట్టాల రద్దు కోరుతూ రైతులు చేపట్టిన 'చక్కా జామ్ (జాతీయ రహదారుల దిగ్బంధం)'ను చేపడతామని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా ట్రేడర్స్ (సీఏఐటీ) ప్రకటించింది. 26వ తేదీన రహదారుల దిగ్బంధం చేస్తామని స్పష్టం చేసింది. అంతకుముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. డీజిల్ ధరలు తగ్గించాలని.. జీఎస్టీని సమీక్షించి సిఫారసులు చేయడానికి ఓ కమిటీ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేసింది. భారత్ బంద్‌కు దేశంలోని దాదాపు 40 వేల కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతున్నాయని సమాచారం. ఈ భారత్ బంద్‌లో దాదాపు 8 కోట్ల మంది వ్యాపారులు పాల్గొనున్నారు.

డిగ్రీ విద్యార్థిని హత్య

(మొదటిపేజీ తరువాయి)

సుమారు మూడు గంటలుగా ధర్నా కొనసాగుతోంది. దీంతో రోడ్డుపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హత్యకు ప్రేమ వ్యవహారమే కారణంగా పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న తెదేపా, సీపీఐ, పలు సంఘాల నేతలు ధర్నా ప్రాంతానికి చేరుకొని మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు ధర్నా విరమించేది లేదని తేల్చి చెప్పారు.

ఘరానా...'కి'(లా)లేడి..!!

పెళ్లి పేరుతో వ్యాపారికి..టోకరా

రూ.11 కోట్లు స్వాహా

నకిలీ ఐపీఎస్ ఆఫీసర్ శ్రుతి సిన్హా మాయాజాలం

(పల్లెవెలుగు,హైదరాబాద్) : పెళ్లి పేరుతో ఓ మహిళ రూ.11 కోట్లు కాజేసిన ఘటన హైదరాబాద్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీ సుల కథనం ప్రకారం... జల్సాలకు అలవాటు పడిన శ్రుతి సిన్హా నకిలీ ఐపీఎస్ అధికారి అవతారమెత్తింది. వీరారెడ్డి అనే వ్యాపా రిని పెళ్లి చేసుకుంటానని నమ్మించింది. అతని వద్ద నుంచి పలు మార్లు రూ.11 కోట్లు తీసుకుంది. కొద్ది రోజుల తర్వాత అసలు విషయం తెలుసుకున్న వీరారెడ్డి పోలీసులను అశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు శ్రుతి సిన్హాతో పాటు ఆమెకు సహకరించిన మరో ముగ్గురిని అరెస్టు చేశారు. ఆమె వద్ద నుంచి రూ.6కోట్ల విలువైన ఆస్తులు, క్రెడిట్, డెబిట్ కార్డులు, ఖరీదైన కార్లు, విల్లా స్వాధీనం చేసుకున్నారు.

పుదుచ్చేరిలో రాష్ట్రపతి పాలన

➢రాజకీయ సంక్షోభం నేపథ్యంలో కేబినెట్‌ఆమోదం

➢ప్రతిపక్ష కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రాకపోవడంతో నిర్ణయం

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : పుదుచ్చేరిలో ఏర్పడ్డ రాజకీయ సంక్షోభం నేపథ్యంలో అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. బలపరీక్షలో విఫలమైన నారాయణ స్వామి రాజీనామా ఆమోదం అనంతరం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపక్ష కూటమి ముందుకు రాకపోవడంతో కేంద్ర కేబినెట్ రాష్ట్రపతి పాలనకు నిర్ణయం తీసుకుంది. పుదుచ్చేరిలో అధికార పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శాసనసభలో కాంగ్రెస్‌కు బలం తగ్గింది. దీంతో అసెంబ్లీలో విశ్వాస పరీక్ష నిర్వహించగా, నారాయణస్వామి ప్రభుత్వం అందులో నెగ్గలేకపోయింది. ఓటింగ్‌కు ముందుగానే సీఎం, మంత్రులు వాకౌట్ చేయడంతో.. విశ్వాస పరీక్షలో అధికార పార్టీ విఫలమైనట్లు స్పీకర్ ప్రకటించారు. తర్వాత ముఖ్యమంత్రి నారాయణస్వామి, కేబినెట్ మంత్రులు లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు రాజీనామాలు అందించారు. అనంతరం పుదుచ్చేరిలో రాష్ట్రపతి పాలన విధించాలని లెఫ్టినెంట్ గవర్న

'అనంత' కలెక్టర్‌కు..పీఎం కిసాన్ అవార్డ్

(పల్లెవెలుగు,అనంతపురం) : ప్రధాన మంత్రి కిసాన్ జాతీయ అవార్డును అనంతపురం జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు అందుకున్నారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ చేతుల మీదుగా బుధవారం ఆయన ఈ అవార్డును తీసుకున్నారు. ప్రధాన మంత్రి కిసాన్ జాతీయ అవార్డుకు అనంతపురం జిల్లా ఎంపికైన సంగతి తెలిసిందే. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఏటా మూడు విడతల్లో పీఎం కిసాన్ సమ్మన్ నిధి పథకం కింద రైతులకు రూ. 6వేల చొప్పున నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తుంది. ఈ పథకం అమలులో అనంతపురం జిల్లా ముందు వరుసలో నిలిచింది.కేంద్ర వ్యవసాయశాఖ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో 5శాతం మంది లబ్దిదారులకు సంబంధించి భౌతిక ధృవీకరణ చేశారు. అసలు వీరు పథకానికి అర్హులేనా? సరైన వివరాలే నమోదు చేశారా? అనే అంశాలను పరిశీలించారు. 2018 డిసెంబర్ 1న ప్రారంభించిన ఈ పథకం కింద జిల్లాలో మొత్తం 63 మండలాల్లో 28,505 మంది లబ్దిదారులు ఉన్నారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మరే జిల్లాలో లేని విధంగా లబ్ధిదారుల భౌతిక ధృవీకరణను 99.6 శాతం పూర్తి చేసింది. ఈ ఘనత సాధించడం పట్ల కేంద్ర ప్రభుత్వం అనంతపురం జిల్లాను ప్రధాన మంత్రి కిసాన్ జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది.

కొత్తగా ముస్తాబైన మారుతి స్విఫ్ట్

అందుబాటులో అప్‌డేట్ వర్షన్

భద్రతాపరంగా మెరుగైన ఫీచర్లు

ధర ఎంతంటే..?

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : మారుతి సుజుకి తన పాపులర్ మోడల్ హ్యాచ్‌బ్యాక్ కారు స్విఫ్ట్‌లో అప్‌డేట్ వెర్షన్‌ను తీసుకొచ్చింది. 2021 స్విఫ్ట్ ఫేస్‌లిఫ్ట్‌ను దేశంలో విడుదల చేసింది. దీని ధర 5.73 లక్షలు (ఎక్స్-షోరూమ్,న్యూఢిల్లీ) నుండి ప్రారంభం. జనాదరణ పొందిన మారుతి స్విఫ్ట్ కారు ఇంటీరియర్ డిజైన్, కాస్మొటిక్స్ మార్పులతోపాటు భద్రతాపరంగా మెరుగైన ఫీచర్లను జోడించింది. 10.67 సెం.మీ మల్టీ-ఇన్ఫర్మేషన్ కలర్ టీఎఫ్‌టీ డిస్‌ప్లే, కొత్త గ్రిల్, మోడల్ కాంట్రాస్ట్ రూఫ్, కొత్త డ్యూయల్-టోన్ ఎక్స్‌టిరియర్ లాంటి అప్‌గ్రేడ్స్ ఉన్నాయి. కొత్త స్విఫ్ట్‌లో ఐడిల్ స్టార్ట్ స్టాప్ (ఐఎస్ఎస్) టెక్నాలజీతో నెక్స్ట్ జనరేషన్ కే-సిరీస్ డ్యూయల్ జెట్ డ్యూయల్ వీవీటీ ఇంజిన్ అందించినట్టు మారుతి సుజుకి ప్రకటించింది. అలాగే కూల్డ్ ఎగ్జాస్ట్ గ్యాస్ రీరిక్యులేషన్ (ఇజిఆర్) వ్యవస్థతో పాటు కొత్త స్విఫ్ట్ తక్కువ ఉద్గారాలను విడుదల చేస్తుందని, అధిక ఇంధన సామర్థ్యం దీని సొంతమని పేర్కొంది.

స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్ సమయం పొడిగింపు

పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల ట్రేడింగ్ సమయాన్ని పొడిగించారు. సాంకేతిక కారణాల వల్ల నిఫ్టీలో ఉదయం 11:40 గంటల నుంచి ట్రేడింగ్ నిలిపివేసిన విషయం తెలిసిందే. సమస్య పరిష్కారం కావడంతో సాయంత్రం 3:45 గంటల నుంచి ట్రేడింగ్ పునఃప్రారంభించారు. నిఫ్టీతో పాటు సెన్సెక్స్ సమయాన్ని సైతం సాయంత్రం 5 గంటల వరకు పొడిగించారు. దీంతో నిఫ్టీ ప్రారంభ సెషన్ నుంచి ట్రేడింగ్‌ను ఆరంభించింది. సాయంత్రం 3:55 గంటల సమయంలో సెన్సెక్స్ 348 పాయింట్ల లాభంతో 50,095 వద్ద కొనసాగుతుండగా.. నిఫ్టీ 99 పాయింట్లు ఎగబాకి 14,807 వద్ద ట్రేడవుతోంది. బ్యాంకింగ్, క్యాపిటల్ గూడ్స్, ఆర్థికం, పీఎస్‌యూ రంగాల సూచీలు లాభాల్లో పయనిస్తుండడం సూచీలకు దన్నుగా నిలుస్తోంది. ఐటీ, టెక్, ఆటో, లోహ రంగ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కోల్ ఇండియా,

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, బ్రిటానియా షేర్లు లాభాల్లో కొనసాగుతుండగా.. టాటా కన్సల్టెన్సీ, యూపీఎల్, గెయిల్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, శ్రీ సిమెంట్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

నకిలీ మందుల...గుట్టు రట్టు

భీమవరంలో కలకలం

అజిత్రోమైసిన్ పేరిట సుద్ద మాత్రల అమ్మకం

విజయవాడ డ్రగ్ ల్యాబొరేటరీ పరిశీలనలో వెల్లడి

(పల్లెవెలుగు,అమరావతి) : పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నకిలీ మందుల గుట్టు రట్టయింది. మాత్రల్లో ఎలాంటి మందు లేకుండా అమ్ముతుండటం కలకలం రేపుతోంది. ఇలాంటి నకిలీ మందులు రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని షాపుల్లో ఉన్నాయి, వాటిని తయారు చేసే కంపెనీలు ఎన్ని ఉన్నాయన్న దానిపై ఔషధ నియంత్రణ శాఖ చర్యలు చేపట్టింది. ఇప్పటికే భీమవరానికి రెండు బృందాలను పంపి విచారణ జరిపిస్తోంది. వివరాల్లోకి వెళితే.. నాలుగు రోజుల క్రితం ఓ మెడికల్ షాపులో అక్కడి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కొన్ని అజిత్రోమైసిన్ ట్యాబ్లెట్లను సేకరించి పరీక్షల నిమిత్తం విజయవాడలోని డ్రగ్ ల్యాబొరేటరీకి పంపించారు. వీటిని ఇక్కడ పరిశీలించగా.. 500 ఎంజీ అజిత్రోమైసిన్‌లో కనీసం 10 శాతం కూడా మందు లేనట్టు వెల్లడైంది. సుమారు 8 బ్యాచ్‌ల మందులను పరిశీలించగా అన్ని మందులూ ఇలాగే ఉన్నట్టు తేలింది. ఉత్తరాఖండ్‌కు చెందిన ఓ కంపెనీ ఈ మందులను తయారు చేసినట్టు గుర్తించారు. బ్యాచ్ నంబర్లు, తయారీ తేదీ వంటివన్నీ మల్టీనేషనల్ కంపెనీ స్థాయిలో ముద్రించి ఉండటంతో సాధారణంగానే జనం కొనుగోలు చేస్తున్నారు. కానీ ఆ మందులను పరిశీలిస్తే మాత్రం సుద్ద బిళ్లలుగా తేలింది. అసలు ఉత్తరాఖండ్‌లో అలాంటి కంపెనీ ఉందా, రాష్ట్రంలోనే ఎక్కడైనా తయారు చేస్తున్నారా, మందుల దుకాణదారు వాటిని ఎక్కడ కొన్నారు, అవి ఇంకా ఎక్కడైనా అమ్ముడవుతున్నాయా అన్న కోణంలో విచారణ చేపట్టారు. దగ్గు తగ్గేందుకు అజిత్రోమైసిన్ మాత్రలు వాడతారు. వీటిని వేసుకోవడం వల్ల దగ్గు తగ్గకపోగా మరేదైనా సమస్యలు వచ్చే అవకాశముందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతున్నామని, పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఔషధ నియంత్రణ శాఖ సంచాలకులు ఎంబీఆర్ ప్రసాద్ చెప్పారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మరిన్ని నమూనాలను ల్యాబొరేటరీలో పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకూ నరసరావుపేట నకిలీ మందులకు అడ్డాగా ఉండేది. ఇప్పుడు భీమవరంలోనూ ఈ మందులు బయటపడటంతో అధికారులు ఉలిక్కిపడ్డారు.

9 రాష్ట్రాలకు కేంద్ర బృందాలు

పెరుగుతున్న కరోనా కేసుల దృష్ట్యా కేంద్రం ప్రత్యేక చర్యలు

వెల్లడించిన కేంద్ర ఆరోగ్యశాఖ

కేసుల హెచ్చుతగ్గుల నేపథ్యంలో ఆందోళన

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : దేశంలో గత కొన్ని రోజులుగా కరోనా కేసుల్లో హెచ్చుతగ్గులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం కట్టడి చర్యలు ప్రారంభించింది. దేశంలో కరోనా కేసులు ఎక్కువగా నమోదవుతున్న 9 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి కేంద్రం బుధవారం ఉన్నతస్థాయి బృందాలను పంపింది. కరోనా నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చూడాలంటూ ఆయా రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి లేఖలు రాశారు. ముగ్గురు సభ్యులతో కూడిన ఆ బృందాలను మహారాష్ట్ర, కేరళ, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, పంజాబ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌కు పంపినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కేంద్ర బృందాలు ఆయా రాష్ట్రాల కరోనా కట్టడి చర్యలను పర్యవేక్షిస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోగ్య నిపుణులు, అధికారులతో చర్చించి వైరస్ వ్యాప్తి గొలుసును తెంచేందుకు ప్రయత్నిస్తారన్నారు. కేసులు పెరుగుతున్న రాష్ట్రాల్లో కరోనా టెస్టులు తగ్గించినట్లు గుర్తించామని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాష్ట్రాలకు రాసిన లేఖల్లో పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో కరోనా టెస్టుల సంఖ్య పెంచాలని ఆయన సూచించారు. కరోనా లక్షణాలున్నా రాపిడ్ టెస్టుల్లో నెగెటివ్ వచ్చిన వారికి ఆర్టీపీసీఆర్ టెస్టులు తప్పనిసరిగా చేయాలని ఆయన ఆదేశించారు. దేశంలో నమోదవుతున్న కేసుల్లో ఎక్కువ శాతం మహారాష్ట్ర, కేరళల నుంచే వస్తున్నాయని ఆయన తెలిపారు. కరోనా జన్యుమార్పిడి చెందుతూ ప్రమాదకరంగా మారుతుండటంతో ప్రభుత్వాలు అలసత్వం

వహించరాదని ఆయన ఆదేశించారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఒక్కసారిగా కేసులు పెరగడంపై నివేదికలు అందించాలన్నారు.

బండి వీధివరకేనండి...!

ఇంటింటికీ రాని రేషన్ వాహనాలు..పోర్టబులిటీ లేక కార్డుదారుల అవస్థలు..





పల్లెవెలుగు, నందికొట్కూరు: ఇంటింటికీ రేషన్ పంపిణీ కార్యక్రమానికి ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. ఇంటింటికీ కార్యక్రమం కాస్తా వీధి పంపిణీ కార్యక్రమంగా మారిపోయింది. ఎండీవో ఆపరేటర్లకు సరైన అవగాహన లేకపోవడం, ప్రభుత్వం కొత్త నిబంధనలతో పోర్టబులిటీ విధానాన్ని ఎత్తివేయడం, లబ్ధిదారులకు ఎక్కడ తీసుకోవాలనే సరైన సమాచారం లేకపోవడం వంటి కారణాలతో పంపిణీ కార్యక్రమం ప్రహసనంగా మారింది. ఈ పరిస్థితుల్లో కార్డుదారులు రేషన్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గం మొత్తంమీద ఈ నెల 23వ తేదీ వరకు 52.69 శాతం మాత్రమే పంపిణీ చేశారు. గ్రామాల్లో రేషన్ సరకుల వాహనాలు ఎప్పుడొస్తాయో తెలియక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు.

నియోజకవర్గంలో 80,659 కార్డులు : నియోజకవర్గంలోని నందికొట్కూరు మున్సిపాలిటీ తో పాటు పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లి, మిడుతూరు ,నందికొట్కూరు, మండలాల్లో దాదాపుగా మొత్తం 80,659 కుటుంబాలకు రేషన్ కార్డులున్నట్టు అంచనా. నందికొట్కూరు మండలం లో 11,656, నందికొట్కూరు మున్సిపాలిటీలో 13,850 రేషన్ కార్డులు ఉన్నాయి. మున్సిపాలిటీలోని 14 సచివాలయ పరిదిలో రేషన్ బియ్యం పంపిణీ చేయడం కోసం తొమ్మిది ట్రక్కు లను జిల్లా అధికారులు కేటాయించారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా కార్డులోని ప్రతి సభ్యునికి బియ్యం, కందిపప్పు, చక్కెర వంటివి పంపిణీ చేస్తుంటారు. గతంలో ఎక్కడి కార్డుదారులు అక్కడి దుకాణంలోనే సరకులు తీసుకునేవారు. ఈ నిబంధనలకు ప్రభుత్వం సడలింపు ఇచ్చింది. రేషన్ కార్డు ఉంటే ఎక్కడైనా తీసుకోవచ్చు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల పథకంలో భాగంగా ఇంటింటికీ రేషన్ సరకులు పంపిణీ చేసే కార్యక్రమానికి ఈ నెల ఒకటో తేదీ నుంచి శ్రీకారం చుట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పట్టణాల్లో ఒకటో తేదీ ప్రారంభమైన పంపిణీ కార్యక్రమం కోర్టు ఆదేశాల మేరకు 15వ తేదీ నుంచి గ్రామాల్లోనూ మొదలైంది. వాహనదారులు ఇంటింటికీ వెళ్లకుండా వీధిలో ఒక చోట నిలిపి అక్కడి నుంచే పంపిణీ చేస్తున్నారు. కొన్ని చోట్ల సర్వర్ సమస్యలు, ఆపరేటర్లకు పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం వంటి కారణాలతో పూర్తిస్థాయిలో పంపిణీ కావడం లేదు. నియోజకవర్గంలో ఇప్పటివరకు కేవలం 52 శాతం మాత్రమే పంపిణీ పూర్తయింది.

అందుబాటులో లేకుంటే అంతే సంగతులు: ఇంటింటికి సరకులు పంపిణీ చేసేందుకు ఏర్పాటుచేసిన వాహనాల యజమానులకు(ఆపరేటర్లు) నెలకు రూ.16 వేలు ఇచ్చేలా ప్రభుత్వం తొలుత నిర్ణయించింది. బియ్యం ఇళ్లకు తరలించేందుకు హమాలీ పని చేయలేమని, ప్రభుత్వం ఇస్తున్న నగదు ఆయిల్ ఖర్చులకు సరిపోవడం లేదని, వాహనాలు సందుల్లోకి వెళ్లడం లేదని వంటి సమస్యలతో వాహనదారులు ఆందోళన చేశారు. ప్రభుత్వం వారికి మరో రూ.5 వేలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయినా ఏ గ్రామంలోనూ ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్న దాఖలాల్లేవు. వీధిలో ఒక ప్రాంతానికి వాహనం వెళ్తే, వాలంటీర్ల ద్వారా కార్డుదారులకు విషయాన్ని తెలిపి అందరికీ ఒకే చోట పంపిణీ చేస్తున్న ఉదంతాలే అధికం. ఒకవేళ వాహనం ఆ ప్రాంతానికి వచ్చిన సమయంలో అందుబాటులో లేకపోతే వారు ఎక్కడ తీసుకోవాలో తెలియడం లేదని కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గడువులోగా లక్ష్యాన్ని చేరుకుంటాం : పోర్టబులిటీ సౌకర్యం లేక పట్టణ ప్రాంతంలో కొంతమంది కార్డుదారులు సరకులు తీసుకోలేకపోయారు. గ్రామాల్లో ప్రారంభమైన మొదట్లో కాస్త నెమ్మదిగా ఉన్నా గత రెండు, మూడు రోజుల నుంచి వేగంగా పంపిణీ సాగుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పంపిణీ చేసి లక్ష్యాన్ని చేరుకుంటామని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

వ్యాక్సిన్‌ను అందరూ వేయించుకోవాలి.. అపోహ వద్దు

కడప జిల్లా పోలీసులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్

వ్యాక్సిన్ వేయించుకున్న జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన)ఖాసిం సాహెబ్

పల్లెవెలుగు, కడప: జిల్లాలో పోలీసులకు కోవిడ్ వ్యాక్సి నేషన్ ప్రారంభమైంది. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పని చేస్తున్న పోలీసు సిబ్బంది కోసం కడప నగరంలోని పోలీసు సంక్షేమ వైద్యశాల, ఉమేష్ చంద్ర స్మారక కళ్యాణ మండపంలో వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభమైంది. కోవిడ్ వాక్సినేషన్ కేంద్రాన్ని పోలీసు సంక్షేమ వైద్యశాల లో జిల్లా ఎస్పీ శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ ప్రారంభించారు. కోవిడ్ వ్యాక్సిన్ పై ఎలాంటి అపోహలు వద్దని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.ఖాసిం సాహెబ్ స్థానిక పోలీసు సంక్షేమ వైద్యశాల లో టీకా వేయించుకున్నారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రతి పోలీస్ సిబ్బంది కో వ్యాక్సిన్ను వేయించుకునేలా జిల్లా ఎస్పీ శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని ఇతర పట్టణాలు, మండల కేంద్రాల్లో ఉన్న పోలీస్ స్టేషన్లలోని సిబ్బంది సమీప పీహెచ్సీలలో ఈ వ్యాక్సిన్ వేయించుకునేలా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) ఖాసిం సాహెబ్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ రిషికేశవ రెడ్డి, ఏ.ఆర్ డి.ఎస్.పి రమణయ్య, పోలీసు సంక్షేమ వైద్యశాల వైద్యులు డా. సమీరా, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి మాత్రమే ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

పల్లెవెలుగు, కల్లూర్ అర్బన్: కల్లూరు మండల పరిధిలోని బస్తీపడు గ్రామంలో ఒకే ఇంట్లో ఒకే కుటుంబానికి 5 ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి నిరసిస్తూ మరియు అర్హులైన వాళ్లకి ఇళ్ల పట్టాలని ఇవ్వాలని సుమారు 200 మంది గ్రామ స్తులతో కల్లూరు ఎమ్మార్వో ఆఫీస్ నందు ధర్నా చేయడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో పాల్గొన పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి , చరితమ్మ మాట్లాడుతూ వైసీపీ నాయకులకి ఒకే కుటుంబంలో 5 మంది పేరిట ఇళ్ల పట్టాలు ఇవ్వటం దారుణమని అలాగే ప్రభుత్వ ఉద్యోగుల వున్న ఇంట్లో ఇళ్ల పట్టాలు ఇవ్వటం తగదని చెప్పడం జరిగింది ఎమ్మార్వో రమేష్ బాబు గారిని కలిసి వినతి పత్రం ఇచ్చి తక్షణమే విచారించి అనర్హులని పట్టాలని తీసేయాలని కోరడం జరిగింది. అలాగే వాటర్ షెడ్ కి చెందిన భూమిని గ్రామ వైసీపీ నాయకులు కబ్జా చేయాలనీ చూస్తున్నారని చెప్పడం ఆ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తిపాడు కు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో.. టీడీపీ మాజీ కార్పొరేటర్ చేరిక



పల్లెవెలుగు, ఏలూరు: పశ్చిమగోదావరి జిల్లాఏలూరులో వైయస్సార్ సిపి పార్టీ లోకి కొనసాగుతున్న వలలు ఏలూరు నగరపాలక సంస్థ లోని 11వ డివిజన్ కు చెందిన టీడీపీ మాజీ కార్పొరేటర్ పెరుమాళ్ళ హేమ శశికళ.టిడిపి నాయకుడు పెరుమాళ్ళ నగేష్ తన అనుచరులతో ఆదివారం సాయంత్రం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని సమక్షంలో వైఎస్ఆర్ సిపి పార్టీలోకి జాయిన్ అయ్యారు. నగేష్ కుమార్ హేమశశికళ.ఆలూరి రవి లతో పాటు పలువురికి పార్టీ కండువాలు కప్పి మంత్రి ఆళ్ల నాని వైఎస్ఆర్ సిపి కి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు.సంక్షేమ కార్యక్రమాలు నచ్చడం తో స్వచ్ఛందంగా వైఎస్సార్సీపీ లోకి రావడం తనకెంతో ఆనందంగా ఉందని మీ అందరికీ తాను ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని మీ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని మంత్రి ఆళ్ల నాని చెప్పారు.మున్సిపల్ ఎన్నికలలో నగరంలోని 50 డివిజన్లలో పోటీలో ఉన్న వైఎస్సార్సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి అండగా నిలవటానికి కార్యకర్తలు.నాయకులు, మహిళలు సమిష్టిగా పనిచేసి విజయబావుటా ఎగురవేయాలని మంత్రి ఆళ్ల నాని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్ఎంఆర్ పెదబాబు.ఎం ఆర్ డి బలరాం, మామిళ్ళపల్లి జయప్రకాష్,డాక్టర్ దిరిశాల వరప్రసాద్,కొత్త రంగారావు.కోయ సత్య బాబు, ఉదయ్ ఈశ్వరరావు, ఆళ్ల గణేష్,బండారు కిరణ్ కుమార్,బుద్ధాల రాము పలువురు నాయకులు పాల్గొన్నారు

సర్పంచ్ సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడదాం



పల్లెవెలుగు, రుద్రవరం: మండలంలోని ఆలమూరు గ్రామంలో నూతనంగా ఎంపికైన సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడతామని పంచాయతీ కార్యదర్శి పాములేటి సచివాలయ సిబ్బంది తెలిపారు. గ్రామంలోని సచివాలయంలో నూతనంగా ఎంపికైన సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి నాగేశ్ దంపతులను బుధవారం పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది శాలువా కప్పి పూలమాలతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పాములేటి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సర్పంచ్ లక్ష్మీదేవికి అందుబాటులో ఉండి గ్రామ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లి ఆమె ఆదేశాల మేరకు వాటిని పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని అలాగే సచివాలయం పరిధిలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేస్తామని విధినిర్వహణలో సచివాలయ సిబ్బందికి సర్పంచ్ లక్ష్మీదేవి సహాయసహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

39. 30 లక్షలతో రైతు భరోసా, మినీ ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణాలు

పల్లెవెలుగు, రుద్రవరం: మండల పరిధిలోని కోటకొండ గ్రామం లో రూ 39. 30 లక్షలతో రైతు భరోసా, మిని ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు పంచాయతీరాజ్ డిఇ నాగరాజు తెలిపారు. బుధవారం ఆయన గ్రామంలో నూతన భవనాలు నిర్మించేందుకు కొలతలు వేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో రైతు భరోసా మినీ ఆరోగ్య కేంద్రం నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వెంకటేష్ కు సూచించామన్నారు. భవన నిర్మాణాలు పూర్తయితే రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని అలాగే మినీ ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకట రాముడు వైసీపీ నాయకుడు రామకృష్ణ సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు వైసిపి నాయకులు తదితరులు ఉన్నారు.

ఏకగ్రీవాల మీద ఉన్న ఆసక్తి ప్రజా సంక్షేమం మీద చూపించండి...?

-వి.ఎస్.అమీర్ బాబు, కడప అసెంబ్లీ టీడీపీ ఇంచార్జి

పల్లెవెలుగు, కడప: కడప, కో.ఆపరేటివ్ కాలనీలోని తన స్వగృహంలో జరిగిన మీడియా సమావేశంలో అమీర్ బాబు మాట్లాడుతూ...గత మార్చి నెలలో జరిగిన కడప కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వంలో అధికార పార్టీ పోలీసు అధికారులను ఉపయోగించుకొని చేయని దుర్మార్గాలు లేవు...ప్రజా రంజకంగా పరిపాలన చేస్తే ఇలాంటి బలవంతపు ఏకగ్రీవాలను ఒడిగట్టడం ఎందుకు...? ప్రజాభంజకంగా పరిపాలన చేయడం వల్లనే ఇలాంటి అధికార దుర్వినియోగాననికి పాల్పడుతున్నారని విమర్శించారుకొందరు ఆర్వోలు టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థుల నామినేషన్ పత్రాలలో జతచేసిన కులధృవీకరణ, ఆదాయ పత్రాలను వైసీపీ నేతల ప్రలోభోలకు తలొగ్గి తొలగించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్టేనని దుయ్యబట్టారు. దుష్ట రాజకీయాలు ఎందుకు? టీడీపీ అభ్యర్థులు కానీ, ప్రజలు కానీ ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాస్వామ్యంలో బెదిరింపు రాజకీయలు నడవవు గాలికి వచ్చిన ప్రభుత్వం గాలికే పోతుందని... 20 నెలలుగా ఎక్కడైనా అభివృద్ధి పనులు చేసారా...? అని ప్రశ్నించారు. ఎస్.ఈ.సీ. వారు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలను వాయిదా వేసి ఇప్పటికీ దాదాపు సంవత్సర కాలం అవుతున్నందున రీనోటిఫికేషన్ ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ తరపున ఎస్.ఈ.సీ. ని కోరడం జరిగింది. కాబట్టి ఎస్.ఈ.సీ. గారు మునిసిపల్ ఎన్నికలపై పునరాలోచించాలని అన్నారు. ఈ సమావేశంలో శివకొండా రెడ్డి, అమూరి బాలదాసు, జలతోటి జయకుమార్, రాంప్రసాద్, పేట నాగరాజు, నాసిర్ అలీ, కొమ్మలపాటి, కొండా సుబ్బయ్య, సురేష్ పాల్గొన్నారు.

గుడి నిర్మాణాలే గ్రామస్తుల సంకల్పం

పల్లెవెలుగు, రుద్రవరం: మండలంలోని కోటకొండ గ్రామంలో ఆంజనేయ స్వామి మరియు సుంకులమ్మ గుడి నిర్మించుకోవాలన్నది గ్రామస్తుల సంకల్పం అని ఆ గ్రామ వైసీపీ నాయకుడు రామకృష్ణ గౌడ్ తెలిపారు. గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి మరియు సుంకులమ్మ గుడి పడబాటవడంతో తిరిగి వాటి స్థానంలో నూతనంగా గుడి నిర్మాణాలు చేపట్టాలని గ్రామ పెద్దలు గ్రామస్తులు సంకల్పబలంతో గుడుల నూతన నిర్మాణాలు ప్రారంభించామన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళడంతో వారు స్పందించి దేవాదాయ శాఖ అధికారులతో చర్చించి 36 లక్షల నిధులను మంజూరు చేయించారన్నారు. గ్రామంలో నూతనంగా గుడులు నిర్మించేందుకు దేవాదాయ శాఖకు 9లక్షల సిఫీజ్ చెల్లించామని దీంతో దేవాదాయశాఖ అధికారులు వెంటనే నిధులు మంజూరు చేయడంతో నూతన గుడి నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ పెద్దలు గ్రామస్థుల సహకారంతో గుడి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని నిర్మాణాలు పూర్తి అయితే గ్రామస్తుల సంకల్పం నెరవేరడమే కాకుండా గ్రామానికి మంచి జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయనతోపాటు పలువురు వైసిపి నాయకులు గ్రామ పెద్దలు ఉన్నారు.

ఈ బెల్ట్ వేస్తే బెల్లీ ఫ్యాట్ మాయం!

ఈ బెల్ట్‌తో పొట్ట చుట్టూ కొవ్వు ఈజీగా కరుగుతుందట

చక్కనమ్మ చిక్కినా అందమే' అనేది పాత సామెత. 'చిక్కినమ్మే చక్కనమ్మ' ఇది లేటెస్ట్ ట్రెండ్. నిజానికి ఎవరైనా సరే.. సన్నగా, సరైన కొలతలతో ఉంటే.. మిగతాదంతా మేకప్‌తో, క్రేజీ డ్రెస్‌లతో కవర్ చేసేసుకోవచ్చు. అందుకే లావుగా, బొద్దుగా కనిపించే కంటే.. స్లిమ్‌గా, జీరో సైజ్ మెయిన్‌టైన్ చెయ్యడానికే ఇష్టపడుతుంటారు అమ్మాయిలు. అలాంటి వారి కోసమే ఈ స్లిమ్మింగ్ బెల్ట్. ఇది ఆకర్షణీయమైన ఆకృతిని అందిస్తుంది. ఈ ఫిట్‌నెస్ బెల్ట్ కొవ్వు ఉన్న శరీరభాగాలకు చుట్టుకుంటే.. అధిక ఫ్రీక్వెన్సీ మసాజ్ వైబ్రేషన్‌తో, తేలికపాటి హీట్‌తో.. కొవ్వును సమర్థవంతంగా తగ్గిస్తుంది. మరీ ముఖ్యంగా పొట్ట, నడుము భాగాల్లో కొవ్వుని పూర్తిగా కరిగిస్తుంది. లేటెస్ట్ ఎలిప్టికల్ స్వింగింగ్ మసాజ్ టెక్నాలజీతో రూపొందిన ఈ ప్రొడక్ట్.. బరువు తగ్గించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. శారీరక వ్యాయామంలానే.. భుజం, తొడలు, వీపు భాగం, చేతులు ఇలా కొవ్వు పేరుకున్న ప్రదేశాల్లో ఈ బెల్ట్‌ను చుట్టుకుని రోజుకు పది నిమిషాలు ఉంచితే చాలు.బెల్ట్ ముందు భాగంలో రెడ్, గ్రీన్ బటన్స్ ఉంటాయి. బెల్ట్‌ని బాడీకి కావాల్సిన విధంగా అడ్జెస్ట్ చేసుకునే వీలుంటుంది. దీనికి కనెక్ట్ చేసుకునేందుకు హైక్వాలిటీ రిమోట్ ఉంటుంది. దానిలో ఆన్/ఆఫ్ బటన్‌తో పాటు టైమర్ బటన్, ఆటో 1,2,3 అనే మోడ్స్, మాన్యువల్ బటన్ వేర్వేరుగా ఉంటాయి. 5 నిమిషాలు, 8 నిమిషాలు, 10 నిమిషాలు, 12 నిమిషాలు అని నాలుగు టైమింగ్ బటన్స్ ఉంటాయి. ఫంక్షన్, స్ట్రాంగ్, వీక్ అనే ఆప్షన్స్ ఉంటాయి. ఈ బెల్ట్‌కి ప్రత్యేకమైన చార్జర్ లభిస్తుంది. ఈ న్యూ టెక్నాలజీ బెల్ట్ ధర 52 డాలర్లు. అంటే 3,787 రూపాయలు. ఇలాంటి మోడల్స్ అదనపు సౌకర్యాలతో మార్కెట్‌లో చాలానే అమ్ముడుపోతున్నాయి.

పముఖ క్యాలెండర్ షూట్‌లో

విజయ్ దేవరకొండ

ముంబై : టాలీవుడ్ క్రేజీ స్టార్ విజయ్ దేవరకొండ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.'అర్జున్ రెడ్డి' మూవీతో ఒక్కసారిగా ఇండస్ట్రీలో ఎంతో క్రేజ్ సంపాదించుకున్న విజయ్‌కు టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు కూడా ఎంతోమంది ఫ్యాన్స్ ఉన్నారు. 'లైగర్' చిత్రంతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్న విజయ్..ప్రముఖ ఫోటోగ్రాఫర్ డబూ రత్నాని క్యాలెండర్ షూట్‌లో తొలిసారిగా పాల్గొన్నాడు. ప్రతీ ఏడాది ప్రముఖ స్టార్ హీరో, హీరోయిన్లతో డబూ రత్నాని కాలెండర్ షూట్ నిర్వహిస్తారన్న సంగతి తెలిసిందే.

ఇప్పటికే ఐశ్వర్యరాయ్, కియారా అద్వానీ, షారుఖ్ ఖాన్, హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్, వరుణ్ ధావన్ , అభిషేక్ బచ్చన్ వంటి పాపులర్ స్టార్స్ డబూ రత్నాని ఫోటోలకు ఫోజులివ్వగా, ఈ ఏడాది 2021 కాలెండర్ షూట్‌లో విజయ్ హ్యాండ్‌సమ్‌గా కనిపించనున్నారు.ఇప్పటికే దీనికి సంబంధించిన షూట్ పూర్తి చేసినట్లు డబూ రత్నాని తెలిపారు. ప్రస్తుతం విజయ్.. మాస్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వస్తున్న 'లైగర్' మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. చార్మీ, కరణ్ జోహార్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం తెలుగు, హిందీతో పాటు తమిళం కన్నడ మాలయాళ బాషాల్లో సెప్టెంబర్ 9న విడుదల కానున్నట్లు ఇటీవల చిత్ర యూనిట్ ప్రకటించింది. ఇందులో విజయ్ సరసన బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే నటిస్తున్నారు. ఈ సినిమా తర్వాత సుకుమార్, శివ నిర్వాణ దర్శకత్వాల్లో విజయ్ దేవరకొండ నటించనున్నారు.

కుప్పంలో టీడీపీకి మరో షాక్

కార్యకర్తల ఆగ్రహానికి తలొగ్గిన టీడీపీ ప్రధాన నేతలు

తాజా పరిణామాలపై కుప్పంలో హాట్ టాపిక్

అమరావతి : ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుకు మరో షాక్ తగిలింది. ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలై కష్టాల్లో ఉన్న అధినేతకు తెలుగు తమ్ముళ్లు వరుస షాకులు ఇస్తున్నారు. తాజాగా చంద్రబాబు నాయుడు పీఏ మనోహర్ ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆయన వైదొలిగారు. కాగా 35 ఏళ్లుగా టీడీపీకి కంచుకోటగా ఉన్న చంద్రబాబు సొంత అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో ఆ పార్టీ దారుణ ఓటమి చవిచూడటం కార్యకర్తలు, స్థానిక నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఓటమికి పార్టీ నేత వ్యవహార తీరే కారణమంటూ తిరుగుబాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన ఆ పార్టీ ఇన్‌చార్జ్ మునిరత్నం, చంద్రబాబు పీఏ మనోహర్‌లకు స్థానిక కార్యకర్తలు ఎదురుతిరిగారు. ఈ ఇద్దరి తీరు వల్లే ఎన్నికల్లో ఓటమి చెందామని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కార్యకర్తల ఆగ్రహానికి తలొగ్గిన మనోహర్ పీఏ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. మరోవైపు గురువారం నుంచి కుప్పంలో ఆ పార్టీ అధినేత పర్యటించనున్న నేపథ్యంలో బుధవారం మండలాల వారీగా టీడీపీ సమావేశాలు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శ్రీనివాసులు, మనోహర్, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మునిరత్నం హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. టీడీపీలో తాజా పరిణామాలపై కుప్పంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కాగా టీడీపీ ఆవిర్భావం నుంచి కంచుకోటగా ఉన్న చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడిన విషయం తెలిసిందే. కుప్పం నియోజకవర్గంలో 89 పంచాయతీల్లో ఎన్నికలు జరగ్గా, 74 పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు విజయం సాధించారు. పది పంచాయతీల్లో టీడీపీ డిపాజిట్లు గల్లంతయ్యాయి. బాబు గుండె కాయ అన్ని చెప్పుకునే గుడుపల్లె మండలంలో 13 పంచాయతీలు వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంది.

108 సిబ్బందే.. బంగారం నొక్కేశారు!

రామగుండం: రోడ్డు ప్రమాదం ఘటనలో 2 కిలోల 300 గ్రాముల బంగారం మాయమైన కేసును రామగుండం పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. కేసుకు సంబంధించిన వివరాలను రామగుండం సీపీ సత్యనారాయణ మీడియాకు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం మల్యాలపల్లి వద్ద నిన్న తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీలోని గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన బంగారం వర్తకులు, అన్నదమ్ములు కొత్త శ్రీనివాసరావు (55), రాంబాబు (45) మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో వారి గుమస్తా గుండా సంతోష్, కారు డ్రైవర్ డి.సంతోష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రాజీవ్ రహదారిపై డివైడర్‌ను కారు ఢీకొనడంతోపాటు వంద అడుగుల దూరంలో ఉన్న సూచిక బోర్డు సిమెంటు గద్దెను బలంగా తాకి పక్కనున్న కాల్వలోకి పడిపోయింది.ప్రమాదం జరిగిన వెంటనే కొన ఊపిరితో ఉన్న రాంబాబు, గుండా సంతోష్, డి.సంతోష్‌లను 108 వాహనంలో గోదావరిఖని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బాధితుల వెంట సుమారు 5కేజీల 600 గ్రాముల బంగారం ఉందని బాధితుల కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. అయితే, 108 సిబ్బంది 3 కిలోల 300 గ్రాముల బంగారాన్ని ఎస్ఐ శైలజకు అప్పగించారు. వ్యాపారుల వద్ద ఉన్న మరో 2 కిలోల 300 గ్రాముల బంగారం మాయమైనట్లు బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు 24 గంటల్లో కేసును ఛేదించారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న 108 డ్రైవర్ గుండా లక్ష్మారెడ్డి, ఎమర్జెన్సీ టెక్నీషియన్ తాజుద్దీన్ 2 కిలోల 300 గ్రాముల బంగారాన్ని దాచి పెట్టారు. తమకు 3 కేజీల 300 గ్రాముల బంగారం దొరికిందని పోలీసులకు అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు 108 సిబ్బందిని విచారించగా అసలు విషయం వెలుగు చూసింది. బంగారానికి సంబంధించిన అన్ని బిల్లులను పరిశీలించిన తర్వాతే బాధితులకు అప్పగిస్తామని సీపీ వివరించారు. ప్రమాదం నుంచి ఎంతో

మందిని కాపాడిన 108 సిబ్బంది అత్యాశ వారికి చెడ్డపేరు వచ్చేలా చేసిందని సీపీ వ్యాఖ్యానించారు. అత్యవసర సేవలు అందించే సిబ్బంది అత్యాశకు పోకుండా మెరుగైన సేవలందించాలని సూచించారు.

వేతనాలు 7.7% పెరుగుతాయ్

బ్రిక్స్ దేశాల్లో భారత్‌లోనే అత్యధికం 2021పై ఎయాన్ నివేదిక

దిల్లీ: ఈ ఏడాది భారత్‌లో వేతనాలు సగటున 7.7 శాతం మేర పెరిగే అవకాశం ఉందని ఓ నివేదిక పేర్కొంది. బ్రిక్ దేశాలన్నింటిలోనూ భారత్‌లోనే వేతనాల పెంపు ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. 2020లో భారత్‌లో వేతనాలు సగటున 6.1 శాతం మేర పెరిగాయని వివరించింది. అంతర్జాతీయ వృత్తి నిపుణుల సేవల సంస్థ ఎయాన్ పీఎల్‌సీ ఈ నివేదికను రూపొందించింది. దేశవ్యాప్తంగా 20 పరిశ్రామిక రంగాల్లోని 1,200 కంపెనీలపై జరిపిన సర్వే ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. 'వ్యాపార కార్యకలాపాలపై కరోనా ప్రభావం ఏమేరకు పడిందనే విషయంపై పూర్తి అవగాహన వచ్చాక వేతనాల పెంపు అంశాన్ని కంపెనీలు పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. అయితే పెంచిన వేతనం పూర్తిగా ఉద్యోగుల చేతికి ఇవ్వకుండా, అందులో కొంత డబ్బును కొత్త వేతన నిర్వచనం ప్రకారం ఎక్కువ మొత్తంలో భవిష్య నిధి చందా కట్టేందుకు వాడే అవకాశాలూ ఉన్నాయ'ని ఎయాన్ ఇండియా (పర్‌ఫెర్మాన్స్, ప్రోత్సాహకాల విభాగం) సీఈఓ నితిన్ సేథి అన్నారు. నివేదికలో ఇంకా ఏముందంటే.2021లో వేతనాలను పెంచే ఉద్దేశంలో ఉన్నట్లు 88 శాతం కంపెనీలు సర్వేలో వెల్లడించాయి. 2020లో వేతనాల పెంపు వైపు మొగ్గు చూపిన సంస్థలు 75 శాతమే.ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పుంజుకుంటుందనడానికి చాలా కంపెనీలు వేతనాల పెంపు దిశగా యోచన చేస్తుండటమే ఓ నిదర్శనమని సర్వే తెలిపింది. ఇ-కామర్స్, వెంచర్ కేపిటల్, హై-టెక్/ ఐటీ సాంకేతికత, లైఫ్ సైన్సెస్ రంగాల్లో వేతనాల పెంపు

ఎక్కువగా ఉండటానికి ఆస్కారం ఉంది. ఆతిథ్యం/ రెస్టారెంట్లు, స్థిరాస్తి, మౌలిక రంగాలు, ఇంజినీరింగ్ సేవల కంపెనీల్లో వేతనాల పెంపు చాలా తక్కువగా ఉండొచ్చని సర్వేలో తేలింది.గత కొన్నేళ్లతో పోలిస్తే వలసల రేటు (12.8%) చాలా తక్కువగా ఉందని కూడా సర్వే గుర్తించింది. ఆచితూచి నిర్ణయం తీసుకునేందుకు ఉద్యోగులు ప్రాధాన్యం ఇస్తుండటంతో ఒక ఉద్యోగం నుంచి వేరే ఉద్యోగానికి మారే వాళ్ల సంఖ్య కూడా పెద్దగా ఉండకపోవచ్చని తెలిపింది. 2020లో కఠిన లాక్‌డౌన్ ఆంక్షలకు నిర్ణయం తీసుకున్నప్పటికీ బ్రిక్స్ దేశాలన్నింటిలో భారత్‌లో అత్యధిక వేతనాల పెంపు ధోరణి కొనసాగొచ్చని నివేదిక వెల్లడించింది.

కొత్త చట్టం.. విడాకులు మరింత ఖరీదు

బీజింగ్ : చైనా కోర్టు వెల్లడించిన ఓ తీర్పు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ చర్చకు దారి తీసింది. విడాకులు ఇవ్వాలని భావించే వ్యక్తి.. గతంలో తన భార్య చేసిన ఇంటి పనికి కూడా డబ్బులు చెల్లించాల్సిందిగా ఆదేశించింది. ప్రస్తుతం ఈ తీర్పుపై దేశ వ్యాప్తంగా చర్చ మొదలయ్యింది. మహిళల పని పట్ల మీకు ఇంత చిన్న చూపా అంటు ఎక్కువ మంది విమర్శలు చేస్తుండగా.. కనీసం ఇప్పటికైనా గుర్తించారు అంటూ కొందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం అమల్లోకి వచ్చిన చైనా కొత్త సివిల్ కోడ్ ప్రకారం, విడాకులు తీసుకునే జంటల్లో.. వారు కలిసి ఉన్న రోజుల్లో భార్యలు ఇంట్లో ఎక్కువ బాధ్యతలు తీసుకుంటే అందుకు గాను వారు పరిహారం కోరవచ్చు. భరణం కాక ఇది అదనం. ఈ ఏడాదే చట్టం అమల్లోకి వచ్చింది. ఆ వివరాలు.. చెన్-వాంగ్ దంపతులకు ఐదు సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. ఈ క్రమంలో కొద్ది రోజుల

క్రితం విడాకులు తీసుకున్నారు. ఆ సమయంలో కోర్టు ఆమెకు భర్త నుంచి భరణం ఇప్పించింది. ఇదిలా ఉండగా ఈ నెల 4 నుంచి కొత్త సివిల్ లా అమల్లోకి వచ్చింది. ఈ క్రమంలో వాంగ్ కొత్త చట్టం ప్రకారం తామిద్దరు కలిసి ఉన్న ఐదేళ్లలో ఇంటి పనులు చేసినందుకు గాను తనకు ఎక్స్‌ట్రా డబ్బులు చెల్లించాల్సిందిగా కోరుతూ బీజింగ్ కోర్టును ఆశ్రయించింది.

మళ్లీ రాజుకున్న పెట్రో సెగ

ముంబై: దేశవ్యాప్తంగా ఇంధన ధరల మంటలు కొనసాగుతున్నాయి. రెండు రోజుల విరామం తరువాత మంగళవారం పెట్రోల్, డీజిల్ మళ్లీ పరుగందుకున్నాయి. పెట్రోలుపై 25 పైసలు, డీజిల్‌పై 35 పైసల చొప్పున పెరిగింది. దీంతో ఈ నెలలో ఇప్పటివరకు పెట్రోల్ ధరలు 15 సార్లు పెరిగి రికార్డు స్థాయిల వద్ద వాహనదారులను బెంబే లెత్తిస్తున్నాయి. ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ సంస్థల తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో పెట్రోల్ లీటరుకు రూ.90.83, డీజిల్ ధర రూ. 81.32 కు చేరింది. ముంబైలో పెట్రోల్ లీటర్‌కు రూ.97.34కు చేరగా, డీజిల్ రూ.88.44 వద్ద ఉంది పలునగరాల్లో పెట్రోలు, డీజిల్ ధరలు లీటరుకు చెన్నైలో పెట్రోల్ రూ.92.90, డీజిల్ రూ.86.31కోల్‌కతాలో పెట్రోల్ రూ.91.12, డీజిల్ రూ.84.20హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.94.54, డీజిల్ రూ.88.69 అమరావతిలో పెట్రోల్ రూ.97.08, డీజిల్ రూ.90.69 కాగా వినియోగదారుల నడ్డి విరుస్తున్న పెట్రో మంటపై ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో నిరసనకు దిగాయి. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. శివసేన కూడా పెరుగుతున్న పెట్రో ధరలపై కేంద్రం

అక్షర్ '6' విన్యాసం.. ఇంగ్లాండ్ విలవిల

తొలి ఇన్నింగ్స్‌లో రూట్‌సేన 112 ఆలౌట్‌మొతెరాలో టీమ్‌ఇండియా దుమ్మురేపింది. మోదీ స్టేడియంలో ఇంగ్లాండ్‌ను ఓ ఆటాడుకుంది. 'గులాబి చెర్రీ'ని గింగిరాలు తిప్పుతూ అక్షర్ పటేల్ మరోసారి '5ం' వికెట్ల విన్యాసం ప్రదర్శించాడు. అతడికి అశ్విన్ (3 వికెట్లు) తోడవ్వడంతో ఇంగ్లిష్ జట్టు డే/నైట్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 112కు ఆలౌటైంది. ఇంగ్లాండ్ జట్టులో జాక్ క్రాలీ (53బీ 84 బంతుల్లో 10ఐ4) టాప్ స్కోరర్.లంబూతో ఆరంభం ప్రపంచంలోనే అతిపెద్ద స్టేడియం. కఠిన ప్రత్యర్థితో గులాబి పోరు. తన కెరీర్లో వందో టెస్టు. ఇంకేముంది ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్‌ను మరింత వేడుకగా మార్చుకున్నాడు సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ. జట్టు స్కోరు రెండు పరుగుల వద్దే ఇంగ్లాండ్ ఓపెనర్ డామ్ సిబ్లి (0)ని పెవిలియన్ పంపించి టీమ్‌ఇండియాకు శుభారంభం అందించాడు. వేగంగా ఆడుతున్న మరో ఓపెనర్ జాక్ క్రాలీ (53బీ 84 బంతుల్లో 10ఐ4)కు అండగా నిలిచిన జానీ బెయిర్‌స్టోను అక్షర్ పటేల్ వికెట్ల ముందు దొరకబుచ్చుకొని రెండో వికెట్ పడగొట్టాడు. అయితే కెప్టెన్ జో రూట్ (17బీ 37 బంతుల్లో)తో కలిసి క్రాలీ మూడో వికెట్‌కు 47 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు.అక్షర్ 6, అశ్విన్ 3 ఇంగ్లాండ్ ఆటగాళ్లు నిల దొక్కుకుంటున్న సమయంలో అశ్విన్ తెలివైన ఎత్తుగడతో జోరూట్‌ను పెవిలియన్‌కు పంపించాడు. ఫుల్లర్ లెంగ్త్ బంతితో వికెట్ల ముందు దొరకబుచ్చుకొన్నాడు. రూట్ సమీక్ష కోరినా ఫలితం లేకుండా పోయింది. అప్పుడు స్కోరు 74/3. మరికాసేపటికే అర్ధశతక వీరుడు జాక్ క్రాలీని అక్షర్ పటేల్ బోల్తా కొట్టించడంతో ఇంగ్లాండ్ 81/4తో భోజన విరామానికి వెళ్లింది. ఆ తర్వాత అక్షర్ అద్భుతం చేశాడు. సొంతమైదానంలో ఆడుతున్న అతడు తన అనుభవాన్ని ఉపయోగించుకున్నాడు. భిన్నమైన కోణాల్లో బంతులు విసురుతూ ఇంగ్లాండ్ ఆటగాళ్లను మానసికంగా దెబ్బతీశాడు. బెన్‌స్టోక్స్ (6), బెన్‌ఫోక్స్ (12), జోఫ్రా ఆర్చర్ (11), స్టువర్ట్ బ్రాడ్ (3)ను పెవిలియన్‌కు పంపించి వరుసగా రెండో టెస్టులో '5ం'

వికెట్ల ఘనత అందుకున్నాడు. అతడి ధాటికి ఆంగ్లేయులు వందలోపే చాపచుట్టేస్తారనిపించింది. మరోవైపు ఒలీ పోప్ (1), జాక్‌లీచ్ (3)ను యాష్ ఔట్ చేశాడు. తొలిరోజే తమకు అనుకూలించిన పిచ్‌ను ఉపయోగించుకొన్న స్పిన్నర్లు 9 వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను 112కు పరిమితం చేశారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

పల్లెవెలుగు, పులివెందుల: పులివెందుల పట్టణం లోని గురుకుల పాఠశాల విద్యార్థుల కు బుధవారం డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరణ్య మాట్లాడుతూ విద్యార్థులు అనారోగ్యం తో బాధ పడుతున్నందున హెల్త్ క్యాంప్ కండక్ట్ చేయడం జరిగిందనితెలిపారు.ఇక్కడ వున్న 160 మంది పిల్లలతో మాట్లాడగా పౌష్టిక ఆహార లోపం ఎక్కువ గా వున్నట్లు గుర్తించడం జరిగిందని వెల్లడించారు.22 మంది పిల్లలు ఆరోగ్య సమస్యలు చెప్పడం జరిగిందని. ఎక్కువ గా కడుపు నొప్పి వున్నదని విద్యార్థులు తెలిపారన్నారు. ఇద్దరి కి వాంతులు, నలుగురికి తలనొప్పి, చెవి నొప్పి వంటి అనారోగ్య సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారు అన్నారు. అందరినీ పరీక్షించి తగిన మందులు ఇచ్చారు. పై సమస్యలన్నిటికీ పౌష్టికాహారం లోపమని నిర్ధారించడం జరిగిందన్నారు .కాబట్టి విద్యార్థులకుచ పౌష్టిక ఆహారం అందించవలసిందిగా సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సతీష్, ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్ పాల్గొన్నారు.

మానవతామూర్తి వర్ధంతి సభను జయప్రదం చేయండి..

కడప పల్లెవెలుగు : మానవతామూర్తి కటారు లక్షుమ్మ రెండో వర్ధంతి సభ చాపాడు మండలం పల్లవోలు గ్రామంలో ఈనెల 27వ తేదీన జరుగుతుందని ఈసభను జయప్రదం సిపిఐ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. వర్ధంతిసభ కరపత్రాలను సిపిఐ జిల్లా కార్యాలయం హొచిమిన్ భవన్ లో ఈరోజు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 20ఏళ్లకు పైగా ప్రొద్దు టూరు-మైదుకూరు జాతీయ రహదారిపై వృద్ధాశ్రమాన్ని నడుపుతూ ఎంతోమంది వృద్దులకు సేవచేసిందన్నారు. లక్షుమ్మ కుటుంబ సబ్యులు మొత్తం కమ్యూనిస్టు పార్టీకి అంకితమై పనిచేసేవారని గుర్తుచేశారు. చిన్న గుడిసెతో మొదలైన ఈవృద్ధాశ్రమం రైతుల సహాయసహకారాలతో అభివృద్ధి చెందిందన్నారు. అనారోగ్యంతో ఈమె మరణించిందని చెప్పారు. కులమత తేడాలు లేకుండా కన్నబిడ్డలు దూరంగా నెట్టేసిన వృద్ధ తల్లిదండ్రులకు, మతిస్థిమితం లేనివారికి అమ్మలాగ సేవ చేసిందని కొనియాడారు. అనాథలు మరణించిన తర్వాత ఎంతోమందిని స్వయంగా స్మశానవాటికలో ఖననం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. తను చనిపోయిన తర్వాత నేత్రదానం చేయించమని కోరడం ఆమె దాతృత్వానికి మచ్చుతునక అని కొనియాడారు. మనిషిపై ,మానవత్వం పై నమ్మకం ,ప్రేమ అరుదైపోతున్న నేటి సమాజంలో ఇటువంటి మానవతామూర్తుల గురించి స్మరించుకోవడం చాలా అవసర మన్నారు. ఈసభకు ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సి.కాసీం హాజరౌతున్నారని, చాలామంది రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజాకళాకారులు, మెజీషియన్ లు, ఏపి ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి చంద్రానాయక్, గాయకులు ఆర్ పిచ్చయ్య, విరసం వరలక్ష్మి, కర్నూలు ,చిత్తూరు, అనంతపురం, గుంటూరు జిల్లాల కళాకారులు, పాల్గొంటారని వివరించారు.

రక్తదాన శిభిరం ఏర్పాటు.:

కటారు లక్షుమ్మ వర్ధంతి సందర్భంగా శనివారం రక్తదాన శిభిరం ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు పల్లవోలు రమణ తెలిపారు. కడప రెడ్ క్రాస్ ద్వారా రక్తసేకరణ జరుగుతుందని చెప్పారు. రక్తదాతలకు సర్టిఫికెట్,మెమెంటోలను బహుకరిస్తామన్నారు. ఈ కరపత్రాలను ఆవిష్కరణ లో నాగార్జున్

రెడ్డి, ఎఐయస్ఎఫ్ రాష్ట్ర నాయకులు గంగాసురేష్, జిల్లా ఉపాధ్యక్షులు జి.ఓబులసు, సంజీవ, బి. రాజ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరోనాతో ప్రముఖ గాయకుడు మృతి

కన్ను మూసిన పంజాబీ సింగర్ శార్దూల్ సికందర్

సంతాపం ప్రకటించిన పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : పంజాబీ ప్రముఖ గాయకుడు శార్దుల్ సికందర్ కన్నుమూశారు. ఆయన వయసు 60 ఏళ్లు. ఇటీవల శార్దుల్ కరోనా వైరస్ బారిన పడ్డారు. దీంతో మొహాలీలోని ఫోర్టిస్ ఆసుపత్రిలో చేరారు. కరోనాతోపాటు ఇతర ఆరోగ్య సమస్యలకు కూడా చికిత్స పొందుతున్న? శార్దుల్ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈయన మరణాన్ని పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ ట్విటర్‌లో తెలిపారు. సింగర్ మృతిపట్ల పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ సంతాపం ప్రకటించారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ.. పంజాబ్ వాసులు గొప్ప సింగర్, నటుడిని కోల్పోయారని పేర్కొన్నారు. ఆయన మరణం పంజాబీ ఫిలిం ఇండస్ట్రీకి తీరని లోటు అని అన్నారు. సీఎంతోపాటు శిరోమణి అకాలీదళ్ ప్రెసిడెంట్ సుఖ్‌బీర్ సింగ్ బాదల్, ఇతర ప్రముఖులు, గాయకులు శార్దుల్ మృతిపై దిగ్భ్రాంతి ప్రకటించారు. కాగా శార్దూల్ సికిందర్ పంజాబీ ఫోక్ సింగర్, పాప్ సింగర్. 1980లో ఆయన రోడ్‌వేస్ ది లారీ పేరిట మొదటి ఆల్బమ్‌ను విడుదల చేశారు. ఆ తర్వాత శార్దూల్‌కు మంచి పాపులారిటీ వచ్చింది. మంచి హిట్ సాంగ్స్ ఇచ్చారు. ఆయన నటనకు మంచి గుర్తింపు కూడా వచ్చింది. జగ్గా దకురా మూవీలో శార్దూల్ నటన ఎందరినో మెప్పించింది.

బ్రహ్మంగారి ధర్మ ప్రచార యాత్ర

బ్రహ్మం గారి ఉపాసకులు బ్రహ్మశ్రీ డాక్టర్ కృష్ణమాచార్య

పల్లెవెలుగు ,చెన్నూరు: లోకకళ్యాణం కోసం కాలజ్ఞానాన్ని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మానవాళికి అందించగా, దానిని నలుమూలల భక్తజనానికి చేరువయ్యే దిశగా ధర్మ "ప్రచార యాత్ర లో" చేరువ చేసేందుకు తమ వంతు గా తమ శిష్యులతో కలిసి ధర్మ ప్రచార యాత్రను చేపట్టడం జరిగిందని బ్రహ్మంగారి ఉపా సకులు, కాల జ్ఞాన ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డాక్టర్ కృష్ణమాచార్య అన్నారు, కాలజ్ఞానం ధర్మప్రచార యాత్ర లో భాగంగా బుధవారం ఉదయం చెన్నూర్ లోని పురవీధులలో ఆ యన వారి శిష్యులతో బ్రహ్మంగారి కాలజ్ఞానాన్ని గురించి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన కు మాజీ సర్పంచ్ వైయస్సార్ సిపి నాయకులు పో ట్టిపాటి ప్రతా పరెడ్డి ఘన స్వాగతం పలికారు, అనంతరం ఆయన మాట్లాడుతూ, బ్రహ్మపదం ఆధ్వర్యంలో బ్రహ్మంగారి కాలజ్ఞాన ప్రచార యాత్రను తన శిష్య పరివారంతో నలు మూలల ప్రజలకు తెలియజేసే విధంగా ఈ ప్రచార యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కాలజ్ఞాన విశిష్టతను, ప్రజలకు సవివరంగా తెలియజేసేందుకు ఈ యాత్ర చేస్తున్నట్లు ఆయన తెలిపారు,

ప్రజలలో ఉంటే మూఢవిశ్వాసాలను రూపుమాపి, శాంతి సాధనకై తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు, ప్రజలకు బ్రహ్మంగారి తత్వాలు, ఆయన చూపిన మార్గాలు, తెలియ చెప్పడమే మా ముందు ఉన్నటువంటి గొప్ప సవాలు అని ఆయన వివరించారు, విశ్వమంతా ఒకే కులం, ఒకే మతం , ఒకే వర్గం అదే మానవజాతి అని బ్రహ్మంగారు బోధించారు అన్నారు, కులమతాలకు తావివ్వకుండా అప్పట్లోనే బ్రహ్మంగారు వేరువేరు మతాలు, వేరు వేరు కులాలు అయినా క క్కయ్యను, సిద్దయ్యను తన శిష్యులుగా చేసుకుని, మానవాళి అంతా మానవజాతి అని తెలియ చెప్పిన మహోన్నత మైనటువంటి గొప్ప జ్ఞాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు అని ఆయన ప్రజలకు వివరించారు, మంగళవారం నాడు బ్రహ్మంగారి సన్నిధి లో చేపట్టిన ఈ యాత్ర మంగళవారం రాత్రి, అల్లాడుపల్లె వీరభద్ర స్వామి బస్సు చేసి బుధవారం నాడు చెన్నూరు మండలం లోని చెన్నూరు, రామ న పల్లె లో ఈ యాత్ర కొనసాగడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు

బహుముఖ ప్రజ్ఞాశాలి..కట్టమంచి రామలింగారెడ్డి

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : కట్టమంచి రామలింగారెడ్డి గొప్ప విద్యావేత్త, ఆధునిక విమర్శకులు.. బహుముఖ ప్రజ్ఞాశాలి. 1880 డిసెంబర్, 10న చిత్తూరు జిల్లా కట్టమంచిలో సుబ్రహ్మణ్య రెడ్డి, నారాయణమ్మ దంపతుల ఇంట జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో రాజకీయ, ఆర్థిక, తత్వ శాస్త్రాలలో విద్యనభ్యసించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. కొంత కాలం కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. స్వదేశం వచ్చాక బరోడా కళాశాలలో ఆచార్యునిగా తొలి ఉద్యోగం ప్రారంభించారు. ఆ తర్వాత మైసూరు విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా, ప్రిన్సిపాల్‌గా, విశ్వవిద్యాలయ రూపకర్తగా, విద్యాశాఖాధికారిగా పలు బాధ్యతలు నెరవేర్చారు. 1926లో స్థాపించిన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ప్రథమ వైస్ చాన్స్‌లర్‌గా నియమితులై వర్సిటీకి మంచి పేరు సంపాదించి పెట్టారు. పాతకొత్తల మేలు కలయికకు ఆయన వారధి రథసారథి. కవిగా కట్టమంచి వారిది విశిష్టమైన శైలి. 19 ఏళ్ల వయసులోనే ఖండకావ్యంగా 'ముసలమ్మ మరణం' రచించారు. అనంతపురం జిల్లాలోని బుక్కరాయ సముద్రంలో చెరువుకు గండి పడినప్పుడు ఒక ముసలమ్మ గండికి అడ్డం పడి ప్రమాదాన్ని నివారించిన ఘటనను ఇతివృత్తంగా తీసుకుని రామలింగారెడ్డి 'ముసలమ్మ మరణం' కావ్యాన్ని అద్భుతంగా మలిచారు. ఇంకా వీరు సరికొత్త భావాలకు, నూతన ఆలోచనా రీతులకు, మనోవికాసాత్మకమైన రచనలకు అద్దంపడుతూ అద్భుతమైన కావ్యాలను రాశారు. అన్ని తరాలకు ఆదర్శంగా నిలిచిన కట్టమంచి రామలింగారెడ్డి 1951 ఫిబ్రవరి 24న కన్నుమూశారు

మాస్క్ ఎఫెక్ట్

రూ.30 కోట్ల ఆదాయం

మాస్క్ నియమం ఉల్లంఘనతో బీఎంసీకి భారీ ఆదాయం

మంగళవారం ఒక్క రోజులోనే రూ. 45.95 లక్షలు వసూలు

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : తగ్గిందనుకున్న కరోనా మరోసారి పంజా విసురుతోంది. గత కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు ఎక్కువవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా మహారాష్ట్రలో కరోనా తీవ్ర రూపం దాల్చింది. రంగంలోకి దిగిన ప్రభుత్వం మరోసారి కఠినమైన ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో మాస్క్ ధరించని వారికి జరిమానా విధిస్తోంది. ఈ క్రమంలో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్(బీఎంసీ) నిన్న ఒక్క రోజులోనే ముంబైలో జరిమానాల రూపంలో 29లక్షల రూపాయలు వసూలు చేసింది. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించని 14,600 మంది నుంచి ఈ మొత్తం వసూలు చేసినట్లు బీఎంసీ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం మొత్తం మీద 22,976 మంది నుంచి 45.95 లక్షల రూపాయల జరిమానా వసూలు చేసినట్లు బీఎంసీ ప్రకటించింది. ముంబైలో కరోనావైరస్ వ్యాప్తిని అరికట్టడానికి బీఎంసీ కమిషనర్ ఐఎస్ చాహల్ కఠినమైన చర్యలు ప్రకటించిన కొద్ది రోజుల్లోనే ఈ మొత్తం వసూలు చేయడం గమనార్హం. బీఎంసీ తాజా మార్గదర్శకాల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం తప్పనిసరి. ఈ నియమాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే వారికి 200 రూపాయల జరిమానా విధిస్తున్నారు. ఇక 2020 ఏడాది మొత్తం మీద మాస్క్ ధరించని వారి నుంచి ఏకంగా 30,50,00,000 రూపాయలు వసూలు చేసినట్లు బీఎంసీ తెలిపింది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ముంబై పోలీస్,సెంట్రల్, వెస్ట్రన్ రైల్వే వంటి వివిధ ఏజెన్సీలు మాస్క్ ధరించని వారి నుంచి వసూలు చేసిన జరిమానాల మొత్తానికి సంబంధించిన డాటాను బీఎంసీ విడుదల చేయడం ప్రారంభించింది. సబర్బన్ రైల్వే నెట్‌వర్క్‌ను నడుపుతున్న సెంట్రల్, వెస్ట్రన్ రైల్వేలు ఇప్పటివరకు రూ. 91,800 రూపాయలు జరిమానాగా వసూలు చేశాయి. బీఎంసీ గణాంకాల ప్రకారం సంస్థ ప్రతి రోజు మాస్క్ ధరించని సుమారు 13,000 మంది నుంచి రోజుకు సగటున 25 లక్షల రూపాయలకు పైగా వసూలు చేస్తోంది. జరిమానా కట్టలేని వారితో వీధులు ఊడ్చడం వంటి పనులు చేపిస్తోంది.పెరుగుతున్న కోవిడ్-19 కేసులను దృష్టిలో ఉంచుకుని గత వారం, ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే తాజా ఆంక్షలను ప్రకటించారు. లాక్‌డౌన్ విధించాలా వద్దా అని నిర్ణయించడానికి వచ్చే ఎనిమిది రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని సమీక్షిస్తుందని ఠాక్రే చెప్పారు.

భారత్‌లో లగ్జరీ బీఎండబ్ల్యూ బైక్ విడుదల

ఎక్స్ షోరూం ధర రూ.24 లక్షలు

త్వరలోనే డెలవరీలు ప్రారంభం

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : జర్మనీ విలాస కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ మంగళవారం ఆర్ 18 క్లాసిక్ బైక్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. దీని ఎక్స్ షోరూం ధరను రూ.24 లక్షలు. ఈ బైక్ ఇంజిన్ సామర్థ్యం 1902 సీసీగా ఉంది. ఇందులో 6 గేర్లు ఉన్నాయి. రెయిన్, రోల్, రాక్ మోడ్స్ అనే మూడు రైడింగ్ మోడ్‌లను కలిగి ఉంది. పొడవైన విండ్ స్క్రీన్ ప్యాసింజర్ సీట్, ఎల్ఈడీ అదనపు హెడ్ లైట్లు, స్యాడిల్ బ్యాగ్స్ 16-ఇంచ్ ఫ్రంట్ వీల్ తో పాటు ఇంటిగ్రేటెడ్ డిజిటల్ డిస్ప్లే వంటి అత్యాధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ట్రాక్షన్ కంట్రోల్, ఇంజిన్ ట్రక్ కంట్రోల్, హిల్ స్వార్డ్ కంట్రోల్. కీలెస్ రైడ్ సిస్టం, ఎలక్రానిక్ క్రూయిజ్ కంట్రోల్ లాంటి అదనపు ఫీచర్లను కలిగి ఉంది. ఈ మోటార్ సైకిల్

చిన్నారి కాదు..చిచ్చర పిడుగు

ఫైర్ లింబో స్కేటింగ్‌లో ప్రపంచ రికార్డు

ఐదేళ్ల వయసులో జొన్నాదుల లిషిత ప్రతిభ

(పల్లెవెలుగు,తణుకు) : పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన ఐదేళ్ల చిన్నారి జొన్నాదుల లిషిత ఫైర్ లింబో స్కేటింగ్‌లో ప్రపంచ రికార్డు నెలకొల్పింది. తణుకులోని స్కేటింగ్ కోర్టులో మంగళవారం వజ్రా వరల్డ్ రికార్డ్ ఆధ్వర్యంలో 8 అంగుళాల ఎత్తులో ఏర్పాటు చేసిన హార్డిల్స్‌పై మంటలు వస్తుండగా.. వాటి కిందగా స్కేటింగ్ చేసి ప్రపంచ రికార్డు సాధించింది. వజ్రా వరల్డ్ రికార్డ్ సంస్థ సీఈవో తిరుమలరావు అవార్డుతో పాటు ట్రోఫీ, మెడల్స్‌ను చిన్నారికి అందజేశారు. లిషితను రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, విద్యావేత్త గుబ్బల తమ్మయ్య అభినందించారు.

సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒకరు కృషి చేయాలి .

లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు

ప్రతి వేయి మంది మగవారికి 920 మంది మాత్రమే ఆడవారి శాతం ఉంది.

వైద్య అధికారులు జిల్లాలోని స్కాన్ సెంటర్లను తనిఖీ చేయాలి

జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీలో కలెక్టర్ ఆదేశాలు.

కడప,పల్లెవెలుగు : జిల్లాలో బ్రూణ హత్యలు అరికట్టండి. ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను ఉన్నతంగా చదివిద్దాం. దేశం గర్వపడేలా ఆడపిల్లను పెంచుదాం. జిల్లాలో లింగ నిర్ధారణకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఈ మేరకు ప్రభుత్వం నిర్దేశించిన చట్టాన్ని అమలు చేయడంలో పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సి. హరికిరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో గర్భస్థ లింగ నిర్ధారణ, మాతా శిశు మరణాలు అంశాలపై జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి వెంకట రాజేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) సాయి కాంత్ వర్మ తో కలిసి జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రస్తుతం జిల్లాలో ప్రతి వెయ్యి మంది మగవారికి 920 మేర ఆడవారి శాతం ఉందని, మహిళల సెక్స్ రేషియో ను పెంచడానికి అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు అందరూ భాగస్వామ్యం వహించాలని... ఆడబిడ్డను కాపాడుకుందామని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో లింగ నిర్ధారణ పై ప్రభుత్వం నిర్దేశించిన చట్టాన్ని తప్పక అమలు చేయాలని ఆదేశించారు. ఆడబిడ్డను రక్షించుకోవాలంటే మొదటగా లింగనిర్ధారణ పరీక్షలు జరగకుండా చేయాలని, అలాగే గర్భస్రావాలు జరగ కుండా ఆపాలని, ఇందుకు విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో అంగన్వాడీ వర్కర్, ఆయా, ఏఎన్ఎం, ఆశ, మహిళా సంరక్షణ కార్యదర్శిలను భాగస్వామ్యం వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్రూణ హత్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అందుకు తగిన విధంగా పర్యవేక్షణ చేయాలని, ఇందులో పోలీసు శాఖ వారి సహకారం కూడా తీసుకోవాలని వైద్య

ఆరోగ్య శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. పాంప్లెట్లు, ప్రచార కరపత్రాల ద్వారా బ్రూణ హత్యలపై వైద్య ఆరోగ్య శాఖ మరియు ఐసిడిఎస్, విద్యా శాఖలు సంయుక్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. అలాగే మాతాశిశు మరణాలు అంశంపై కూడా సమావేశంలో తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి వెంకట రాజేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం అమలులో అధికారులు, సిబ ్బంది మరింత మెరుగ్గా పనిచేయాలని అన్నారు. అనుకొన్న ఫలితాలను సాధించేందుకు కృషి చేయా లన్నారు. అనంతరం బ్రూణహత్యలు, లింగ నిర్ధారణ చట్టం అమలులో వివిధ అంశాలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిం చారు సమావేశంలో డిఎంఅండ్హెచ్ఓడాక్టర్ అనిల్ కుమార్, ఐఎ డీఎస్ పీడీ పద్మజ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, డి సి హెచ్ ఎస్, డి ఇ ఓ శైలజ, డి పి ఓ ప్రభాకర్ రెడ్డి, దేవా ప్రసాద్, నోడ ల్ అధికారి జోస్నా, డిపిఎంవో లక్ష్మీకర్,

మాధవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

పల్లెవెలుగు, బనగానపల్లె: ప్రముఖ న్యాయవాది మాధవరెడ్డి మాతృమూర్తి తమిదల రామలక్ష్మమ్మ కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులైయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసానిరామిరెడ్డి లాయర్ మాధవరెడ్డి ఇంటికివెళ్లి మాధవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, డాక్టర్. మహమ్మదుశేన్,ఖాజీవాడ 6వ వార్డు మెంబర్ నియోజకవర్గం శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు సురేష్ బాబు,వాలెంటీర్ సుమంత్,హర్షవర్ధన్, రామసుబ్బారెడ్డి, జిన్ను మాబూసా,పాల్గొన్నారు.

నూతన పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవం

పల్లెవెలుగు, మైదుకూరు: నియోజకవర్గం ఖాజీపేట(ఖాజీపేట-కమలాపురం) ప్రధాన రహాదారిలో సుంకేసుల రోడ్డులో ఖాజీపేట ఎంపీపీ అభ్యర్థి సిద్దిక్ ఆధ్వర్యంలో భారత్ పెట్రోలియం నూతన బీఎంబీ ఫిల్లింగ్ స్టేషన్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష, మైదుకూరు శాసన సభ్యులు రఘురామిరెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి కడప నగర మాజీ మేయర్ , వైస్సార్సీపీ కడప పార్లమెంటరీ అధ్యక్షులు సురేష్ బాబు, -మాజీ ఎమ్మెల్యే , రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు అమర్ నాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు - ఖాజీపేట మండల నాయకులు - కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ కోర్టు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్

పల్లెవెలుగు, డోన్: డోన్ పట్టణంలోని తారకరామనగర్‌లో కబడ్డీ పోటీలకు కబడ్డీ కోర్టు నిర్మాణ పనులను పరిశీలించిన (ఎమ్మెల్సీ ,మాజీమంత్రి) కే. ఈ.ప్రభాకర్ ఈ కార్యక్రమంలో కబడ్డీ రాష్ట్ర సెక్రటరీ వీరలంకయ్య, కబడ్డీ జిల్లా సెక్రటరీ రాజశేఖర్ ,యన్ఈ. మద్దయ్య గౌడ్ ,డోన్ మండలం టిడిపి అద్యక్షులు శ్రీనివాసులు , డోన్ మండలం టిడిపి ప్రదాన కార్యదర్శి యం.రంజిత్ కిరణ్ , మర్రి చక్రపాణి ,సుదీష్ , రాజు ,మిద్దపల్లె గోవిందు, అలేబాద్ పరమేశ్ ,సంధు నారాయణ , మద్దిలేటి, యాపదిన్నె శ్రీనివాసులు ,మధు కమలాపురం మధు (జిల్లా బి.సి.సంఘం ఉపాద్యక్షులు), మాధవరాజు సిబిఎన్ ఆర్మీ ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కొవిడ్ టీకా వేయించుకున్న సిబ్బంది

పల్లెవెలుగు, గోనెగండ్ల: మండలకేంద్రమైన గోనెగండ్ల లోని లక్ష్మి పేట లోని ఎంపీపీఎస్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన కోవిడ్ టీకా కేంద్రంలో బుధవారం కోవిడ్ టీకా వేయించుకున్న ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పీఆర్ఎఈ రవీంద్రనాథ్ రెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ ల కోవిడ్ టీకా డాక్టర్ గయజ్ బేగం ఆధ్వర్యంలో వేయించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపోహలు నివృత్తి చేసి వారిలో ధైర్యాన్ని నింపేందుకు ఎంపిడిఓ, పీఆర్ఎఈ లు తొలి టీకా వేయించుకున్నట్లు వారు తెలిపారు.అనంతరం డాక్టర్ గాయజ్ బేగం మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం టీకా వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కాత్యాయని, డాక్టర్ పరిమళ,పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు,వెంకటేష్, పంచాయతీ సిబ్బంది సతీష్,సచివాలయ సిబ్బంది,ఆరోగ్య కార్యకర్త,ఆశ కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడినవారిపై సుమోటో కేసు నమోదు చేయాలి

బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాద్యక్షులు మీసాల ప్రేమ్ కుమార్

పల్లెవెలుగు, కర్నూలు: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేంద్ర సహాయ మంత్రి హోదా కలిగిన నెహ్రూ యువ కేంద్ర జాతీయ వైస్ చైర్మన్ ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి పై అమరావతి జేఏసీ ముసుగులో దాడి చేసిన టీడీపీ గుండాలు తగిన మూల్యం చెల్లించాల్సిందే ననిబిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాద్యక్షులు మీసాల ప్రేమ్ కుమార్ కోడుమూరు నియోజకవర్గం గూడూరులో ఒక సమావేశంలో హెచ్చరించారు . బుధవారం గూడూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి పై చర్చకు ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఛానల్ డెబిట్ కు ఆహ్వానించి ప్రొటెక్షన్ కల్పించలేని ఏబీఎన్ ఛానల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు . మంగళవారం ఆంధ్రజ్యోతి ఏబీఎన్ లో అమరావతి పై డిబేట్ జరుగుతుండగా అమరావతి జేఏసీ ముసుగులో ఉన్న టిడిపి నాయకుడు శ్రీనివాస్ రావు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ వై కె జాతీయ వైస్ చైర్మన్ ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతుండగానే అడ్డంగా జోక్యం చేసుకొని డిబేట్ లో అందరూ చూస్తుండగానే చెప్పుతో దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు ..ఎందుకు పోలీస్ శాఖ జోక్యం చేసుకొని సుమోటోగా కేసు నమోదు చేసి శ్రీనివాస్ రావు పై చట్టరీత్య చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తుందని హెచ్చరించారు ..సిగ్గు శరం లేని టిడిపి నాయకులు రాష్ట్ర అభివృద్ధికి రాజధాని కేంద్రానికి కట్టుబడి ఉండాల్సింది పోయి ఇలా మానసికంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు .ఒకపక్క అధికార పార్టీ అరాచకాలు అక్రమాలకు పాల్పడుతుంటే నేనేమి తక్కువ లేదంటూ మరోపక్క టిడిపి నాయకులు అరాచకాలకు పాల్పడడం ప్రజలు గమనిస్తున్నారని వారికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు ..ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీని పకడ్బందిగా చేపట్టండి

తుగ్గలి, పల్లెవెలుగు: రేషన్ పంపిణి కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని తహశీల్దార్ నిజాముద్దీన్ రేషన్ పంపిణీ వాహనాల డ్రైవర్లకు సూచించారు. ఇందులో భాగంగానే బుధవారము స్థానిక తహశీల్దార్ కార్యలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈసారి రేషన్ పంపిణి గ్రామాలలో కాస్త ఆలస్యమయిందని అయినప్పటికి సంబందిత రేషన్ పంపిణి వాహనాల డ్రైవర్లు ప్రత్యేక చోరవ తీసుకుని ఈనెల ఆఖరులోపు మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా ముమ్మర చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో 11 రేషన్ సరుకుల డోర్ డెలివరి మినిట్రక్కు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ సరులకు అందజేయడం జరుగుతుందని అవసరమైతే వారికి గ్రామాలలో ఉన్న చౌకాదుకాణాల రేషన్ డీలర్లు, సహకరించాలన్నారు.

నివాళులు అర్పించిన భూమా కిషోర్ రెడ్డి

పల్లెవెలుగు, ఆళ్ళగడ్డ : ఆళ్ళగడ్డ పట్టణ నాయకులు సిపి మద్దిలేటి రెడ్డి బుధవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ ఆళ్ళగడ్డ అసెంబ్లీ ఇంచార్జ్ భూమా కిషోర్ రెడ్డి మద్దిలేటి రెడ్డి భౌతికాయంపై పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి పారు.ఆయన వెంట పుట్టాలమ్మ దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ అం బటి మహేశ్వరెడ్డి,బొమ్మిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, హుస్సేన్ రెడ్డిలు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో నారసింహుడికి పూజలు

పల్లెవెలుగు, రుద్రవరం: మండల కేంద్రమైన రుద్రవరంలోని చంద్రుని పేటలో బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి భక్తులతో ఘనంగా పూజలందుకున్నాడు. పారువేట ఉత్సవాలులో భాగంగా రుద్రవరం గ్రామం చేరుకున్న ఉత్సవ మూర్తుల పల్లకి మొదటిరోజు బుధవారం చంద్రుని పేట పడమటి వీధిలో పార్వేట నిర్వహించగా ఆయా తెలుపులపై కొలువుదీరిన ఉత్సవమూర్తులకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. పారువేట పల్లకి గ్రామం చేరుకోగానే బంధు మిత్రులతో స్నేహితులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

కొలువుదీరిన పాలకవర్గాలు

తుగ్గలి, పల్లెవెలుగు: స్థానిన సంస్థల ఎన్నికల్లో భాగంగా ఈనెల 17న నిర్వహించిన 'గామ పంచాయితీ' ఎన్నికల్లో పోటీ చేసి విజయదుందుబీ మోగించించిన కొత్త గ్రామ పంచాయితీ పాలకవర్గం సభ్యులు బుధవారము కొలువుదీరారు. ఇందులో భాగంగానే పగిడిరాయిలో ఆ గ్రామ పంచాయితీ సర్పంచుగా సౌజన్య ఆ గ్రామనికి చెందిన వైసీపీ నాయకులు పాటిల్ జగన్నాధరెడ్డి ఆద్వర్యంలో అలాగే మారెళ్లలో ఆ గ్రామ పంచాయితీ సర్పంచుగా సుగుణమ్మ ఆ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఎర్రం సుధాకర్‌రెడ్డి ఆద్వర్యంలో మరియు రాంపల్లిలో ఆ గ్రామ పంచాయితీ సర్పంచుగా మునీంద్ర ఆ గ్రామానికి చెందిన నాగభూషణంరెడ్డిఆద్వర్యంలో దింతో పాటు పెండెకల్ గ్రామంలో ఆ గ్రామ పంచాయితీకి చెందిన సర్పంచు లీలావతి ఆ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు అట్లా బసిరెడ్డి, అట్లా గోపాల్‌రెడ్డి ఆద్వర్యంలో ఆయా గ్రామ సచివాలయాలలో పంచాయితీ కార్యదర్శుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను చేపట్టారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు అంకాలప్ప, మనోహర్, గోపాల్, రాముడుతో పాటు విఆర్వోలు రేష్మా, రంగన్న, వెంకటరాముడు, నాగమణి మరియు పగిడిరాయి బసిరెడ్డి, రాంపల్లి రాజు, మారెళ్ల అయ్యన్న, లింగన్న, రాముడు, అంజినేయులు, గంగన్న, నాగచంద్ర పాల్గొన్నారు.



పట్టపగలే అక్రమంగా తరలిస్తున్న వృక్షసంపద

పట్టించుకోని అధికారులు

పల్లెవెలుగు, రుద్రవరం: ధనార్జనే ధ్యేయంగా అక్రమ మార్గాలు ఎంచుకున్న కొందరు స్వార్థపరులు అక్రమంగా వృక్ష సంపదను నరికి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు నరికిన వృక్ష సంపదను పట్టపగలే ట్రాక్టర్లలో అక్రమంగా తరలించుకుపోతున్నా అటు అటవీశాఖ అధికారులు గానీ ఇటు రెవెన్యూ అధికారులు గానీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు మెండుగా వినిపిస్తున్నాయి. మండలంలోని అప్పనపల్లె గ్రామ ప్రాంతంలో అక్రమంగా నరికిన వృక్షాల మొద్దులను బుధవారము పట్టపగలే యథేచ్ఛగా ట్రాక్టర్ లో అక్రమంగా తరలించుకుపోయారు. రెవెన్యూ అధికారులు అటవీ శాఖ అధికా రులతో అనుమతులు తీసుకున్న తర్వాతే వృక్షాలను నరకాల్సి ఉంటుంది అయితే అందుకు భిన్నంగా కొందరు స్వార్థపరులు ఎలాంటి అనుమతులు లేకుండా పెద్దపెద్ద వృక్షాలు నరికి అక్రమ మార్గంలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని పలు గ్రామాల తో పాటు పంట పొలాల్లో ఉన్న వందల సంవత్సరాల కాలం నాటి వృక్షాలతో పాటు వారికి పనికివచ్చే ఏ వృక్షాన్ని వదలకుండా అక్రమంగా నరికి ఆళ్లగడ్డ చాగలమర్రి సిరివెళ్ల ప్రాంతాలకు ట్రాక్టర్లలో పట్టపగలే యథేచ్ఛగా అక్రమంగా తరలిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు. అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారులకు ముడుపులు అందజేసి వృక్షాలను నరికి ట్రాక్టర్లలో మొద్దులను అక్రమంగా పట్టపగలే ట్రాక్టర్ ల లో తరలిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ రవాణాను అరికట్టడంలో పోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది అని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. **అనుమతులు లేకుండా వృక్షాల నరికితే కేసులు నమోదు చేస్తారు..... తహసిల్దార్.**

మండలంలోని గ్రామాల్లో గాని పంటపొలాల్లో గాని ఎలాంటి అనుమతులు లేకుండా వృక్షాలను నరికీ అక్రమంగా తరలించినట్లు తమ దృష్టికి వస్తే వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ వెంకటశివ తెలిపారు. ముత్యాలను నరికే ముందు అధికారులతో అనుమతి తీసుకోవాలని లేనిపక్షంలో వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఎవరైనా వృక్షాలు అక్రమంగా నరికుతున్నట్లు గానీ తరలిస్తున్నట్లు గాని సమాచారం అందిన వెంటనే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో విఆర్ఓ లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు.

బడి బాటనే బంగారు బాట



పల్లెవెలుగు, బనగానపల్లె : మండలం రామకృష్ణాపురం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో డాక్టర్ హనుమంతు సహాయంతో జేకేఆర్ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎస్ బ్రహ్మానంద అచారి ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ ,పెన్నులు పంపిణీ , దాతైన డాక్టర్ హనుమంతు కి సన్మానం. బడి బాట బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సును ఉద్దేశించి జేఎస్ఎస్ బ్రహ్మానంద అచారి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడి బాట కావాలని చిన్న పిల్లలు బడికి పెద్దలు పనికి అనే నినాదంతో రామకృష్ణాపురం గ్రామన్ని బాల కార్మిక రహిత గ్రమముగా తీర్చి దిద్దాలని కోరారు తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యాబద్ధులు నేర్పిస్తే ఆస్తులు ఇచ్చే దానికంటే ఎక్కువ అన్నారు 4సంవత్సారాల నుంచి 14సంవత్సారాల పల్లలను పని చేయించుకోవడం చట్ట రీత్యా నేరం అని అన్నారురామకృష్ణాపురం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్ఎం హుస్సేన్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు దుస్తులు పుస్తకాలు అమ్మఒడి 15000 వెలు తల్లుల ఖాతాలో జమచేస్తున్నరు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు కార్య క్రమం దాత అయిన డాక్టర్ హనుమంతు మాట్లాడుతూ అన్న దాతల కన్న విద్య దానం గొప్పది విద్య ఒక పరికరం కాదు అన్నారు అనంతరం డాక్టర్ హనుమంతును హెచ్ఎం. బ్రహ్మానంద అచారి సన్మానించరు ఈ కార్య క్రమంలో హెచ్ఎం హుస్సేన్, రుజువన బేగం లక్ష్మి నారాయణ ఏ. కల్యాణి ఎం. వెంకట రావు వెంకట రమణ పద్మ శివ రామ అంగడి వాడి టీచర్లు భారతి రాధమ్మ మొదలగు వారు పాల్గొన్నారు 200 మంది విద్యార్థులకు పలకలు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు.

గ్రామస్థాయి బుక్ కీపర్లకు అవగాహన కార్యక్రమం

పల్లెవెలుగు,బనగానపల్లె: బనగానపల్లె మండలం డీఆర్‌డీఏ, వైయస్సార్ క్రాంతి పథం ఆఫీసులో గ్రామస్థాయి బుక్ కీపర్ లతో జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్స్ గురించి అలాగే వైయస్సార్ బీమా, వైయస్సార్ చేయూత మొదలగు వైయస్సార్, కేపి కాంపోనెంట్స్ గురించి కూడా ఏరియా కోఆర్డినేటర్ శ్రీ హజరత్ రివ్యూ చేయడం జరిగినది . కార్యక్రమంలో సిబ్బంది పాల్గొనడం జరిగింది. అలాగే బనగానపల్లె మండలంలోని హెడ్ క్వార్టర్‌లోని ఎస్‌బిఐ బ్యాంకు, ఆంధ్ర బ్యాంకు, ఏపిజీబి బ్యాంకు, సిండికేట్ బ్యాంకు మేనేజర్లను ఏరియా కోఆర్డినేటర్ శ్రీ హజరత్ ఏపిఎం శ్రీనివాస్ మేనేజర్లను వైయస్సార్ భీమా గురించి తొందరగా కంప్లీట్ చేయాలని మేనేజర్లను రిక్వెస్ట్ చేస్తూ, ఎఎస్ఎల్ బిసి గైడ్‌లైన్స్ మేనేజర్లకు అందజేయడం జరిగినది. ఏపిఎం డాక్టర్ అడ్డాకుల శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో గ్రామాభివృద్ధి చేయండి

పల్లెవెలుగు ,చాగలమర్రి : గ్రామాలలో పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో గ్రామాభివృద్ధి చేపట్టాలని రాష్ట్ర వైసిపి మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ సూచించారు.బుధవారం మండలంలోని శెట్టివీడు గ్రామంలో సర్పంచు లక్ష్మిదేవి,ఉపసర్పంచ్ ప్రభావతమ్మ,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి స్వప్న సర్పంచు,వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం సర్పంచ్‌ను,వార్డు సభ్యులను వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, ఆ పార్టీ మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వీరభద్రుడు,జిల్లా ప్రచార కార్యదర్శి గణేష్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో వైసిపి నాయకులు పత్తి నారాయణ, రామనా రయణరెడ్డి,రమణగుప్త,పుల్లయ్య,మహబూబ్‌భాష, నరసింహారెడ్డి, ప్రభుకాంత్, మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌లు గోవిందయ్య, సంజీవరాయుడు, చాగలమర్రి ఉపసర్పంచ్ సోహెల్, బాబు,గేట్లమాబు, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

పల్లెవెలుగు ,చాగలమర్రి : మండలంలోని తోడేండ్లపల్లె గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రామిశెట్టి గోవిందయ్య బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు వేణుగోపాల్ 43 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.ఇందులో 41 మంది కంటి అద్దాలకు ప్రతి పాదనలు పంపినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఆలమూరు క్లస్టర్ వైద్యాధికారి వినయ్ మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన వారికే కంటి పరీక్షలు నిర్వహించి అరసరమైన వారికి కంటి అద్దాలను ఉచితంగా ప్రభుత్వం అందజే స్తుందన్నారు.అలాగే ఈ నెల 25న గొడెగనూర్ లో, 26న డి. వనిపెంట గ్రా మంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది మనోహర్,విజయకుమారి,రాణి,అనిత,చెంచులక్ష్మి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరులలో రియల్ దందా...!

- అనుమతులు లేవు..అడిగేవారు లేరు
- ఆత్మకూర్ పట్టణ ,గ్రామీణ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ వెంచర్లు
- భూ మార్పిడి లేకుండానే ప్లాట్లుగా పంట పొలాలు
- దర్జాగా విక్రయం.. రూ. కోట్లలో వ్యాపారం.
- ఆత్మకూరులో విచ్చలవిడిగా రియల్ వ్యాపారం
- నిబంధనలు తుంగలో తొక్కుతూ అనుమతులు.

చోద్యం చూస్తున్న అధికారులు

సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు :-

సయ్యద్ మోటార్ షఫీవుల్లా

పల్లె వెలుగ,ఆత్మకూర్ : ఆత్మకూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లుగా మారుస్తున్నారు.పట్టణంలోని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ మాయాజాలాన్ని ప్రదర్శిస్తూ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు. అనుమతులు తీసుకోకుండా అక్రమ లేఅవుట్లు ఏర్పాట్లు యథేచ్ఛగా అమ్ముకుంటున్నారు. పచ్చటి పొలాలను ప్లాట్లుగా మార్చి వ్యాపారం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వల్ల సాగు భూములన్నీ కనుమరుగవుతున్నాయి. పచ్చని పైర్లతో కళకళలాడిన భూములు ఇప్పుడు ఎటు చూసినా వెంచర్లు.. ప్లాట్లే కనిపిస్తున్నాయి. నిబంధనల కు తూట్లు పొడుస్తూ వెంచర్లు వేస్తున్న అధికారుల్లో చలనం లేదు. సంబంధిత అధికారులు కూడా ముడుపులు అందుకున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. అందుకే వారు చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . ఆత్మకూరు పట్టణంలో సెల్లార్ల కు అనుమతులు లేకున్నా విచ్చలవిడిగా సెల్లార్లు నిర్మిస్తున్న, రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ, సబ్ రిజిస్టర్ కార్యాలయం సిబ్బంది ఈ మూడు శాఖల అధికారుల నిర్లక్ష్యం వల్లే అమాయక ప్రజలు ప్లాట్లు కొని మోసపోతున్నారు. అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. సెల్లార్లపై అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ఇష్టారజ్జంగా సెల్లార్లు నిర్మాణమవుతున్నాయి. ఆత్మకూర్ పట్టణానికి చెందిన సయ్యద్ మోటార్ షఫీవుల్లా అక్రమ లేఔట్ల పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొనిపోయిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. చర్యలు తీసుకోక పోగా దళారుల నుంచి బెదిరింపులకు గురి చేస్తున్నారని సయ్యద్ మోటర్ షఫీవుల్లా మీడియా ముందు వాపోయారు.ఆత్మకూర్ పట్టణ ప్రణాళికా విభాగంలో ఒక్కరి కనుసన్నల్లో జరుగుతున్నట్లు సమాచారం.మరో విశేషమేమంటే అక్రమ లేఅవుట్లు భూములను వ్యవసా యేతర భూములుగా మార్పు చేయించుకోకుండా, కన్వర్షన్ పత్రం పొందకుండానే వ్యాపారం చేస్తు న్నారు. పట్టణానికి ఆనుకుని ఉన్న గ్రామాల్లో నూ కోట్లాది రూపాయల రియల్ఎస్టేట్ వ్యాపారం సాగుతోంది. పచ్చని పొలాలను పనికి రాని భూ ములుగా రికార్డులకెక్కిస్తున్నారు. భూమి కన్వర్షన్ చేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడు తున్నారు. రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో రియల్ఎస్టేట్ వ్యాపారం పెరిగింది. ఇతర ప్రాంతాలకు చెందిన రియల్టర్లు మధ్యవర్తుల ద్వారా రైతులకు చెందిన భూమికి బేరం మాట్లాడుకుంటున్నారు. బేరం కుదిరిన ధరలో నాలుగో వంతు చెల్లించి రిజిస్ట్రేషన్‌కు రెండు నుంచి మూడు నెలలు సమయం తో అగ్రిమెంట్ చేసుకుంటున్నారు. వెంటనే ఆ భూమిని చదును చేస్తున్నారు. రహదారులను సూచిస్తూ ప్లాట్లు ఏర్పాటు చేసి దాని చుట్టూ కంచె, కూర్చునేందుకు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి వేళల్లో సమీపంలోని చెరువుల్లో ఎక్సకవేటర్లు ఏర్పాటు చేసి ట్రాక్టర్ల ద్వారా మట్టిని వెంచర్లకు తరలించి చదును చేస్తున్నారు. అనంతరం ప్లాట్లను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. భూముల మార్పిడి కానీ, పంచాయతీల నుంచి ప్లాన్ అనుమతికానీ తీసుకోకుండానే మొత్తం వ్యవహారం నడుపుతున్నారు. దీంతో ప్రభుత్వానికి చలానా రూపంలో రావాల్సిన ఆదాయానికి భారీగా గండిపడుతోంది.

పట్టా భూముల మార్పుకూ అనుమతి: ప్రయివేటు పట్టా భూములను ఇండ్ల స్థలాలుగా మార్చాలంటే ప్రభుత్వం నుంచి అనుమతులు తప్పనిసరి. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా అధికారికంగా(రికార్డుపరంగా) మార్చాల్సి ఉంటుంది. పట్టా భూమిని రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసిన వ్యక్తి ఇందుకోసం దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. పట్టా భూమికి సదరు సర్వే నెంబరుపై సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదైన ప్రభుత్వ మార్కెట్ ధరలో 3శాతం సొమ్ముతో చలానా చెల్లించి ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి దరఖాస్తుదారుకు ఆర్డీవో వ్యవసాయేతర భూమిగా మారుస్తూ(కన్వర్షన్) ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు. కన్వర్షన్ అయిన భూమి ఇండ్ల స్థలాలు, పరిశ్రమల ఏర్పాటు, వ్యాపార నిమిత్తం వినియోగించుకునేందుకు అనుకూలమైనది. చెరువు శిఖంలో పట్టా భూమి అయినా, ఇతర పట్టాయేతర, వివాదాస్పద, అటవీ భూములు అయితే కన్వర్షన్ సర్టిఫికేట్ జారీ చేయరు. అందుకే కన్వర్షన్ ఉన్న భూముల్లో ఇండ్ల స్థలాల కొనుగోలుకు అభ్యంతరాలు ఉండవు. ఇవేమీ పాటించనప్పటికీ అధికారులు రియల్ వ్యాపారులతో కుమ్మక్కై చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రాకపోగా, ప్లాట్లు కొనుగోలు చేసిన వారు భవిష్యత్‌లో అనుమతుల కోసం తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది.

లే-అవుట్ అనుమతి : కన్వర్షన్ చేసిన భూమిని ఇండ్ల స్థలాలుగా మార్చాలన్నా లేఅవుట్ తప్పనిసరి. ఇండ్ల స్థలాలు చేయాలంటే గ్రామపంచాయతీ/నగరపాలక సంస్థ నుంచి లే-అవుట్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. దీనిలో భాగంగా స్థానిక ప్రజావసరాల నిమిత్తం లేఅవుట్ చేసే భూమిలో 10 శాతం భూమిని గ్రీన్‌బెల్టు స్థలంగా కేటాయించాల్సి ఉంటుంది. అలాంటి భూములకే అనుమతులు జారీ చేస్తారు. లే-అవుట్ చేయాలంటే సదరు స్థలం పరిసరాల్లో నదులు, వాగులు, చెరువులు, డొంకలు వంటి వాటిని గుర్తిస్తూ పటాన్ని రూపొందించాల్సి ఉంది. కానీ పరిసర ప్రాంతాల్లోని వెంచర్లలో ఎక్కడా గ్రీన్‌బెల్ట్ స్థలాలు లేవు. వెంచర్లల్లో ప్లాట్లు కొనుగోలు చేసే వారు వాటికి పూర్తిస్థాయిలో అనుమతులు ఉన్నాయో, లేదో పరిశీలించకోవాలి. అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే భవిష్యత్‌లో అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్న విషయాన్ని కొనుగోలు దారులు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కరోనా టీకాపై వదంతులను నమ్మవద్దు

పల్లెవెలుగు ,చాగలమర్రి :కరోనా వ్యాధి నిరోధక టీకాలపై వస్తున్న వదంతులను నమ్మవద్దని మండల వైద్యాధికారి గంగాధర్,ఎస్ఐ మారుతి తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఎస్ఐ,పోలీస్ సిబ్బందికి, సచివాల యాల సిబ్బందికి కరోనా వ్యాధి నిరోధక టీకాలను వేసారు.ఈ సందర్భంగా ఎస్ఐ,మండల వైద్యాధికారి లు మాట్లాడుతూ ప్రస్తుతం వేస్తున్న టీకా సురక్షితమైనదని ఎవరూ భయపడవలసిన అవసరం లేదన్నారు. అనంతరం వ్యాక్సినేషన్‌పై సచివాలయాల సిబ్బందికి అవగాహన కల్పించారు.కార్యక్ర మంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ,సూపర్‌వైజర్లు రామలిం గారెడ్డి సీతారా ముడు,ప్రమీలమ్మ, ఎమ్ఎల్‌హెచ్‌పిలు కవిత,హరిషా పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

పల్లెవెలుగు ,చాగలమర్రి : స్థానిక శ్రీ వాసవి జూనియర్ కళాశాల విధ్యార్థులు రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు.బుదవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ లో ఆయన మాట్లాడుతూ కళాశాలకు చెందిన విధ్యార్థులు షాహిద్,మహీర్,ప్రశాంతి,ఓబుళమ్మలు ఈ నెల 21న నంద్యాల నంది అకాడమీ క్రీడా మైదానంలో నిర్వహించిన బేస్‌బాల్ జిల్లా స్థాయి సీనియర్స్ మహిళల,పురుషుల విభాగంలో అత్యంత్య ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు.వీరు చిత్తూరు జిల్లా నగరిలో మార్చి 15న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్తులను,వ్యాయామ సంచాలకులు కృష్ణారెడ్డిలను కళాశాల కరస్పాండెంట్ రమణగుప్త,కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

నేడు కౌలుట్ల చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

పల్లెవెలుగు ,దేవనకొండ: మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో వెలసిన కౌలుట్ల చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు 28 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లికార్జున తెలిపారు ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు 24న స్వామి వారి కల్యాణోత్సవం ధ్వజారోహణం శేష వాహన ఉత్సవం రథ కలశ స్థాపన గజవాహన ఉత్సవం స్వామివారి రథోత్సవం 28న వసంతోత్సవం చక్రస్నానం గ్రామోత్సవం తో ముగుస్తాయి అన్నారు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి మల్లికార్జున తెలిపారు అదేవిధంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

వ్యక్తి గుండెపోటు మృతి

పల్లెవెలుగు, బనగానపల్లె: ఎంపీడీవో కే సి నాగప్రసాద్ సమీప బంధువు..రవికృష్ణ (43) గుండెపోటుతో మృతి.. మృతి చెందిన రవి కృష్ణ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు బనగానపల్లె పట్టణంలోని విద్యుత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నారు.. అయితే గత సంవత్సరం రవి కృష్ణ భార్య మృతి చెందడం జరిగింది. ఎందుకు రవి కృష్ణ పూర్తిగా మానసిక ఆందోళనకు గురి కావడం జరిగిందని అయితే మానసిక ప్రశాంతత కోసం బనగానపల్లె మండలం యాగంటి లో వెలసిన ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లడం జరిగింది. యాగంటి ఆలయం సమీపంలో మార్గమధ్యంలో చెట్టు కింద రవికృష్ణ మృతి చెందారు.. సమాచారం తెలుసుకున్న తాము అక్కడికి వెళ్లి చూడగా రవి కృష్ణ మృతి చెందారు.. ఇతని మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని గుండెపోటుతో మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు.

కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న మండల అభివృద్ధి అధికారి

పల్లెవెలుగు, బండి ఆత్మకూరు: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి విడత కోవిడ్ 19 టీకాను మండల అభివృద్ధి అధికారి వాసు దేవ గుప్త మొదటగా టీకి వేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ మండలంలోని కరోనా వైరస్ ను అరికట్టడానిక కరోనా వైరస్ పట్ల ప్రజల్లో ఉన్న భయాన్ని పోగొట్టడానికి. వైద్యాధికారులు ఈ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. వ్యాక్సిన్ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా బుధవారం ఫ్రంట్ లైన్ వర్కర్స్ కు 23 మందికి హెల్త్ కేర్ వర్కర్స్ కు ఆరు మందికి వ్యాక్సిన్ వేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 29 మందికి కరోనా వ్యాక్సిన్ వేయడం జరిగింది .ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ కాంతారావు నాయక్, డాక్టర్ ఉపేంద్ర నాథ్, హెల్త్ సూపర్వైజర్ జయరామిరెడ్డి, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది ,తదితరులు, పాల్గొన్నారు.

పైప్ లైన్ పగిలి తాగు నీరు వృధా...

సిబ్బంది పని తీరుపై ఇప్పుడే ఇలా...ఎండాకాలం ఎలా

పల్లెవెలుగు, గోనెగండ్ల : మండల కేంద్రమైన గోనెగండ్ల లోని స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి దారిలో గత నాలుగు రోజుల నుండి త్రాగునీటి పైప్లైన్ పగిలి నీరు వృధా అవుతుండడంతో స్థాని కులు పోలీస్ స్టేషన్ కు వెళ్లే ద్వారం దగ్గర రాకపో కలకు తీవ్ర ఇబ్బందిగా ఏర్పడింది.అధికారుల నిర్లక్ష్యం పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే గత కొంత కాలంగా ఎస్సీ కాలనీ చర్చి ముందు పైప్లైన్ పగిలి నీరు వృధా అవుతున్న సంబంధిత కుళాయిల లైన్ మెన్ మరియు సిబ్బంది పట్టించుకోకపోవడం తో ఇప్పుడే ఇలా ఉంటే ఎండాకాలం ఎలాగానో అని వీటన్నింటిపై గ్రామ సచివాలయ అధికారులు కుళాయిల లైన్ మెన్ లతో ఏ మాత్రం పని చేయించు కుంటారోనని కాలనీ వాసులు ,ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

➲జిల్లా కలెక్టర్ జి. వీరపాండియన్

పల్లెవెలుగు, కర్నూలు : వేసవి కాలం రానున్న దృష్ట్యా జిల్లాలో ఎక్కడా త్రాగు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ లను జిల్లా కలెక్టర్ జి వీరపాండియన్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలపై ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జి వీరపాండియన్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి వీరపాండియన్ మాట్లాడుతూ జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య తలేత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ముందుగా ప్రతి మండలం, గ్రామాల వారీగా గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని ఎక్కడ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు, ఈఓపి ఆర్ డి లు క్షేత్రస్థాయిలో పర్యటించి బోర్ వెల్స్, హ్యాండ్ పంప్ లలో వాటర్ ఉందో లేదో ముందే చెక్ చేసి గుర్తించాలన్నారు. విద్యుత్తు సమస్య వల్ల వాటర్ పంపింగ్ చేయలేదనే మాట రాకుండా విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రిజర్వాయర్లలో స్టోర్ చేసుకున్న వాటర్ ను కెనాల్, పైప్లైన్ ద్వారా ఎక్కడ లీకేజీ కాకుండా చూసుకుంటూ నీటిని వినియోగించుకోవాలన్నారు. ఎక్కడైనా బోర్లు, మోటర్లు చెడిపోతే వెంటనే మరమ్మతు చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు త్రాగు నీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎలక్షన్ ఉన్నాకూడా వాటర్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టి ఎక్కడ త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవోలతో తరచూ సమీక్షలు నిర్వహిస్తూ సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తూ జిల్లాలో నీటి ఎద్దడిని అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జడ్పీ సీఈఓ వెంకట సుబ్బయ్యకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ డీ.కే.బాలాజీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ సి హెచ్ విద్యాసాగర్, జెడ్పీ సీఈఓ వెంకటసుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ లు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

➲గర పాలక కమిషనర్ డి.కె. బాలాజీ

➲పటిష్ట కార్యచరణతో ప్రశాంత ఎన్నికలు పోలింగ్ కేంద్రాల్లో బారికేడ్లు, సౌకర్యాల కల్పన

➲మునిసిపల్ ఇంజినీర్లు, పోలీస్ అధికారులు కలిసికట్టుగా తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించండి

➲ఈ క్రమంలో మరిన్ని సదుపాయాలు ఏర్పాటు చేయొచ్చు

➲పారదర్శకంగా నగర పాలక ఎన్నికల నిర్వహణ

➲మునిసిపల్, ఎన్నికల ఆర్వోలు, పోలీస్ ఉన్నతాధికారులతో నగర పాలక కమిషనర్ డి.కె. బాలాజీ సమీక్ష సమావేశం

పల్లెవెలుగు, కర్నూలు: కర్నూలు నగర పాలక ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన కార్యాచరణతో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిద్దామని కర్నూలు నగర పాలక కమిషనర్ డి.కె.బాలాజీ పేర్కొన్నారు. బుధవారం నగర పాలక కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ బాలాజీ , అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, కర్నూలు టౌన్ డిఎస్పీ మహేష్ తో కలిసి 13 మంది ఎన్నికల ఆర్వోలు, నగర పాలక ఇంజినీర్లు, పోలీసు ఉన్నతా ధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ డి.కె.బాలాజీ మాట్లాడు తూ...రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శ కాలను అనుసరించి నగరంలో ఎన్నికల నియ మావళిని అమలు పరచాలన్నారు. ఎన్నికల నిబంధ నలను అభ్యర్థులు పక్కాగా పాటించే విధంగా చూడాలని తెలిపారు. మార్చి 3 వ తేదీన ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల తుది జాబితా విడుదల చేసిన తర్వాతే అభ్యర్థులకు అధికారికంగా ప్రచారం చేసుకునే అనుమతి ఉంటుందని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటికే మునిసిపల్ ఇంజినీర్లు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకునేందు పోలింగ్ కేంద్రాల్లో బారికేడ్ల ఏర్పాట్లు , ఇతర వసతుల కల్పనకు పోలీస్ మరియు ఇంజినీరింగ్ విభాగం అధికారులు కలిసి వారి వారి పరిధిలో వచ్చే వార్డుల్లోని పోలింగ్ కేంద్రాలకు పరిశీలించి అక్కడ ఏర్పాటు చేయవలసిన సూచిక బోర్డులు, నిఘా వ్యవస్థపై సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే నగరంలో వివిధ ప్రాంతాల్లో ఆర్వోలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకు న్నారని..వారి వద్ద ఎన్నికల సామగ్రి ఉన్నందున అక్కడ 24 గంటల పాటు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీకి కోరామని, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు టౌన్ డిఎస్పీ మహేష్‌ని ఆదేశించారు. నగర సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ల ఏర్పాటు అందుకు కావాల్సిన పోలీస్ అధికారుల సమాచారం పై కమిషనర్ అరా తీశారు. ఎన్నికల ఆర్వోలు కూడా ఏ సందేశం వచ్చినా ఎన్నికల కమిషన్ వారు జారీ చేసిన హాండ్ బుక్ ను పరిశీలించాలని, సొంత నిర్ణయాలకు చోటు నివ్వొద్దని సూచించారు. నగర పాలక పరిధిలో ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు పరచాలని..ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క మునిసిపల్ డిఈ తమ పరిధిలోకి వచ్చే వార్డుల వివరాలను పోలీస్ అధికారులకు తెలియజేసారు. అలాగే పోలీస్ ఉన్నతాధికారులు కూడా వారి వారి ఫోన్ నంబర్లను మునిసిపల్ ఇంజినీర్లకు తెలిపి..ఏ అవసమున్నా తమకు తెలియజేయాలని చెప్పారు. మునిసిపల్ డిఈలు రాజశేఖర్, రవి ప్రకాష్ నాయుడు, షాకిర్, రసూల్, నాలుగు పోలీస్ స్టేషన్ల సిఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

భాజపా జిల్లా అధ్యక్షులు పాలంకి రామస్వామి

పల్లెవెలుగు, కర్నూలు: బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి హోదా ఉన్న నెహ్రూ యువ కేంద్ర జాతీయ వైస్ చైర్మన్ ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి పై అమరావతి జేఏసీ ముసుగులో దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి పై ఏబిఎన్ చానెల్‌లో చేసిన దాడికి నిరసనగా భాజపా జిల్లా అధ్యక్షులు పాలంకి రామస్వామి అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాలంకి రామస్వామి, రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ పార్థసారథి వాల్మీకి మాట్లాడుతూ ఓ ప్రైవేటు ఛానెల్లో నిర్వహించిన డెబిట్ లో పాల్గొన్న విష్ణువర్ధన్ రెడ్డిపై అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షుడు, టీడీపీ నేత కె.శ్రీనివాస్ అనే వ్యక్తి దాడి చేయడం హేయమైన చర్య అని అమానుషమని ఇది భావప్రకటన స్వేచ్ఛను హరించడమే అన్నారు. దాడికి పాల్పడిన నింధితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా విష్ణువర్ధన్ రెడ్డిపై దాడి పాల్పడిన సరైన చర్య కాదన్నారు. దీనికి టిడిపి పార్టి తగిన మూల్యం చెల్లించుకోవల్సి ఉంటుందని హెచ్చరించారు.పోలీస్ శాఖ జోక్యం చేసుకొని సుమోటోగా కేసు నమోదు చేసి శ్రీనివాస్ రావు పై చట్టరీత్య చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ సమర్పించాల్సి ఉండగా డిఆర్ఓ పుల్లయ్యకు అందించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు నాగరాజు యాదవ్, బిజెపి జిల్లా నాయకులు చెన్నయ్య, కాశీ విశ్వనాథ్, వెంకటహరి, మహిళా మోర్చా నాయకురాలు అరుణా రెడ్డి, శ్రీ జ్యోతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టిజి భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామ సర్పంచులు

పల్లెవెలుగు, కర్నూలు: కర్నూల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిజి భరత్ ను కర్నూల్ మండలం గొందిపర్ల, దేవమాడ గ్రామ పంచాయతీల సర్పంచులు బుధవారం మౌర్యఇన్‌లో కలిశారు. ఈ సందర్భంగా గొందిపర్ల సర్పంచ్ శ్రీనివాసులు, దేవమాడ సర్పంచ్ ఈశ్వరయ్యతో పాటు గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా కలిసి టిజి భరత్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో గొందిపర్ల పంచాయతీలో పూలతోట,దొడ్డిపాడు మజారా గ్రామాల ప్రజలు, దేవమాడ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా నరసింహ మాల దీక్ష విరామణ

పల్లెవెలుగు, ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దీక్ష విరమణ కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. 41 రోజుల పాటు నరసింహ స్వామి దీక్ష ను పూర్తి చేసిన నరసింహ మాలధా రులు మంగళవారం సాయంత్రం నుండి కాలినడకన సుదూర ప్రాంతాల నుండి అహోబిల క్షేత్రం చేరుకున్నారు వేకువజామునే ఇరుముడులు ధరించి దిగువ అహోబిలం నుండి అడవిమార్గాన ఎగువ అహోబిలానికి ఎగువన ఉన్న మాలోల నరసింహ స్వామి ఆలయం వద్దకు వెళ్లారు. అక్కడ అధిక సంఖ్యలో తరలివచ్చిన నరసింహ మాల ధారులు తాము తెచ్చిన ఇరుమూ డులలో తెచ్చిన అవునేయి ని మాలోల సన్నిధిలో జరుగుతున్న సుదర్శన హోమం లో వేశారు. వందలాది మంది నరసింహ స్వామి దీక్ష పరుల గోవిందనామ స్మరణలతో నల్లమల అరణ్యప్రాంతం మారుమ్రోగింది. ఎగువ అహోబిలం ఆలయ ప్రాంగణంలో నరసింహ స్వామి దీక్షాపరులకు వారి బంధువులకు దేవస్థానం నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

జగనన్న మమ్మల్ని గుర్తించండి

పల్లెవెలుగు, కర్నూలు: కోవిడ్19 వారియర్స,డాక్టర్స్ ఆల్ పారామెడికల్ టెక్నీషియన్స్ , స్టాఫ్ వర్క్స్ దాదాపు 24 రోజుల నుండి నిరసన దీక్షలు చేస్తున్న ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ కర్నూల్ సభ్యులకు మద్దతుగా బుధవారం కర్నూలు జిల్లా నేషనల్ ఉమెన్స్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి హసీనా బేగం నిరసనలకు మద్దతు తెలుపుతూ కోవిడ్19 వారియర్స్ చేస్తున్న ర్యాలీలో పాల్గొని వారికి మద్దతు తెలుపుతూ వారిని ఉద్దేశిస్తూ మాట్లాడారు. కోవిడ్19 ఆ సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం శ్రమించిన వీరిని ఉన్నఫలంగా విధుల నుండి తొలగించడం సరైనది కాదు అని అలాగే మన దేశాన్ని కాపాడుతున్నా దేశ జవాన్లు మాదిరిగా పనిచేసిన వీరిని వెంటనే వాళ్లకు రావలసిన వేతనాలు ఇచ్చి ఉద్యోగాలలో మరల చేర్చుకోవాలని అని నేషనల్ ఉమెన్స్ పార్టీ కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు ప్రభుత్వాన్ని కోరారు. అదే సమయంలో ఎండవేడికి తట్టుకోలేక ఒక కాంట్రాక్ట్ ఉద్యోగిని జ్యోతి ఎక్కడ జీతం రాదో ఉద్యోగం వస్తుందా లేదో అనే బాధ లో కుప్పకూలి పోయారు. అక్కడే ఉన్న నేషనల్ ఉమెన్స్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి హసీనా బేగం వెంటనే స్పందిస్తూ అక్కడ ఉన్న కోవిడ్ 19 కొంతమంది వారియర్స్ సహాయంతో ఆ మహిళను పక్కనే ఉన్న ఒక షాపు నీడలో పడుకోబెట్టి కాసేపు అక్కడే ఉండి ఆమెకు ధైర్యం చెప్పారు. కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ నుండి వైద్యులు గాని ఇతర సిబ్బంది గాని రాకపోవడం గమనార్హం ఈ నిరసన కార్యక్రమంలో నేషనల్ వింగ్ ప్రెసిడెంట్ మేరీ పి ఆర్ ఓ సురేఖ కర్నూల్ యూత్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ మరియు కార్యాలయం వాలెంటరీలు సిమ్రాన్, అనిత పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యాదవులంతా ఏకతాటిపై కలిసి నడవాలి : వై. నాగేశ్వరరావు

పల్లెవెలుగు, కర్నూలు : అఖిల భారతీయ యాదవ మహాసభ యాదవ మహాసభ అధ్యక్షులు వెంకటరావు మాట్లాడుతూ వై నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎలక్షన్ల ముందు ఎన్నికల ముందు ఆ తర్వాత చేసి యాదవులను విజయ పథంలో నడిపించేందుకు కృషి చేయడం జరిగింది. యాదవులంతా ఏకతాటిపై నడిచి అందరు కలిసి ఉండాలని కోరారు యాదవులు ఇప్పటికి సంచార జీవులుగా బతుకుతున్నారు. కొంతకాలం కొండల్లో కొండల్లో వాననక ఎండనక తిరుగుతూ గొర్రెలను మేకలను మేపోతున్నారు. అలాంటి సమయంలో యాదవుల కి ఏదన్నా అఘాయిత్యం జరుగుతూనే వారికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు గొర్రెలు చనిపోతే ఆ గొర్రెల గుండుగా ఫ్రీ రిలీజ్ చేయాలని కోరారు. రాముడు మాట్లాడుతూ ముస్లిమ్ ఓకే మాట మీద ఉంది సాధించికుంటారు మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ యాదవ్ లో చైతన్యం రావాలి అంటే విద్య పరంగా ముందుకు వెళ్ళాలి అని చెప్పారు. యాదవులు సంఘాని వాడుకొని రాజకీయలోకి వచ్చి యాదవులు లకి సహకరించడం లేదు..అనంతపురం లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ సన్నిధి గొల్ల సాధించుకుణం ఇపుడు ఉన్నా పార్టీలు యాదవుల కి పదవి ఇవ్వడంలో వెనుకంజ వేస్తున్నారు ఇప్పుడున్న పార్టీలు యాదవులను వాడుకొని వారికి తగిన గుర్తింపు కానీ ఎమ్మెల్యే సీట్లు ఎన్ని ఎంపీ సీట్లు ఇవ్వడం లేదు. ఇప్పుడున్న పార్టీ కొన్ని కులాలకు మాత్రమే కొమ్ముకాస్తున్న.. యాదవుల లో ఇంకా ఇక మధ్యలో ఇంకా ఇక మధ్యలో ఇంకా ఐకమత్యం ఏర్పడాలి. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి యాదవుల యాదవుల సంఖ్య ప్రకారం జనాభా పెరుగుదల సి ఎంపీ సీట్లు ఎన్ని సీట్లు ఇవ్వాలని ఒక డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నారాయణ స్వామి యాదవ్ అనంతపురం నారాయణస్వామి యాదవ్ అనంతపురం వారు మాట్లాడుతూ అధ్యక్షులు వారు మాట్లాడుతూ సంఘం కోసం పోరాడే సంఘాన్ని బలోపేతం చేసి నాడు యాదవ సంగం బలోపేతం అవుతుందని అన్నారు.

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

పల్లెవెలుగు, అవుకు: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ఉప్పలపాడు వైద్య అధికారి డాక్టర్. ఎల్లా రాముడు ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా అవుకు పట్టణంలో ర్యాలీ నిర్వహించి క్షయ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా డాక్టర్. ఎల్లా రాముడు మాట్లాడుతూ రెండు వారాలకు మించి గళ్లతో కూడిన దగ్గు రావడం అలాగే సాయంత్రం వేళలో తరుచు జ్వరం రావడం ,బరువు తగ్గడం ,ఆకలి మందగించడం వంటివి క్షయ వ్యాధి(టిబి)లక్షణాలు అని సూచించారు.ఈ టిబికి ఆరోగ్య ఉప కేంద్రలలో పిహెచ్ సి లలో ఉచితంగా మందులు లభిస్తాయి.టిబి ఉన్న వాళ్ళు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయరాదు. దగ్గినప్పుడు ఉమ్మినప్పుడు చేతి రుమాలు అడ్డం పెట్టుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చిన్న మద్దిలేటి, పి హెచ్ ఎన్ మల్లేశ్వరి,సూపర్ వైజర్ వేణుగోపాల్ రాజు,సుశీలమ్మ,దానమ్మ,టీబీ సూపర్ వైజర్ నరసింహ, హెల్త్ అసిస్టెంట్ రాముడు,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆసుపత్రి పాల్గొన్నారు.

Editor , Publisher, Printer & Owner : **M. KRUPAVARAM,** Door NO. 46/788A, 1st Floor, Opp III Town Police Station, Budhawar Peta, Kurnool 518002, A.P.
Printed at : Narendra Printers, 64/156, Near Municipal Open Air Theatre, S.Nagappa Street, Kurnool - 518 001, *pallevelugu999@gmail.com*, Phone No: 08518 - 279555. Regd : RNI No. APTEL/2013/48484